Volume V - Issue II
February 2022

UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## మీరు నాకు సాక్షులు

# వేచి ఉండవద్దు

కరోనా మహమ్మారితో మనమందరం విసిగిపోయాము. భారిగా వాక్సినేషన్ జరగడం, ఇన్‌ఫెక్షన్ తగ్గుదల ప్రారంభమైంది అనుకుంటే క్రొత్త వేరియంట్ ఓమిక్రాన్ వచ్చింది. వీటికి "ముగింపు" ఎప్పుడో ప్రస్తుతం తెలీదు. దాదాపు రెండేళ్ల తర్వాత మరల పరిచర్య గాడిలో పడుతుందనుకుంటుండగా, కొత్త రకాలు రావడంతో ఎలా పరిచర్యను కొనసాగించాలనే ఆలోచన మనలను వెంటాడుతుంది. భయం, ఆందోళన సమయాల్లో కూడా, దేవుని ప్రజలు పరిచర్యను చేసారని బైబిల్‌లో చూడొచ్చు.

రెండు సంవత్సరాల పాటు బానిసలుగా ఉంటారని తప్పుగా ప్రవచించిన అబద్ధ ప్రవక్తయైన హనన్యాను ప్రవక్తయైన యిర్మీయా ఖండించాడు. రెండు సం॥రాలు కాదు ఏకంగా 70సం॥లు బానిసత్వంలో కొనసాగారు. యూదా భవిష్యత్తు గూర్చిన దేవుని ప్రణాళిక యిర్మీయాకు తెలుసు. చెరలో నుండి విడుదలైన తరువాత ప్రారంభమయ్యే జీవితం వరకు వేచి ఉండలేదు, కానీ చేయవలసిన పని గురించి ఇలా చెప్పారు " నేను మిమ్మును చెరగొనిపోయిన పట్టణముయొక్క క్షేమముకోరి దానికొరకు యెహోవాను ప్రార్థన చేయుడి, దాని క్షేమము మీ క్షేమమునకు కారణమగును" (యిర్మీయా 29:7) అలాగే, స్తెఫను హత్య యెరూషలేంలోని విశ్వాసులలో భయం, అనిశ్చితిని కలిగించింది. హింస తరువాతి కాలం వరకు వేచి ఉండకుండా, చెల్లాచెదురైన క్రైస్తవులు "అక్కడి నుండి వేరే చోటికి వెళ్ళి వాక్యాన్ని బోధించారు" (అపో.కా 8:4). చెరసాల పాలైన పౌలు కూడా, జైలు తర్వాత జీవితం వరకు వేచి ఉండలేదు. అతను జైలు నుండి ఉత్తరాలు పంపాడు, అతిథులను స్వాగతించాడు మరియు తనను చూసిన కాపలాదారులతో కూడా సువార్తను పంచుకున్నాడు. సాక్షిగా జీవించాడు (ఫిలిప్పీ 1:12-14).

ఈ మహమార్మి ఎంతకాలం కొనసాగుతుందో లేదా జీవితానికి, పరిచర్యకు ఇంకా ఎలాంటి సర్దుబాట్లు తెస్తుందో ఏ ఒకరికీ తెలీదు. కాబట్టి, ప్రతి ఒక్కరూ తమను తాము ఇలా ప్రశ్నించుకోవాలి, "దేవుడు నన్ను ఏవిధంగా తన పరిచర్యను చేయాలని కోరుతున్నాడు?" మన సమాజంలో చాలా స్పష్టమైన అవసరాలు ఉంటాయి. ఉదాహరణకు, ఈ మహమ్మారి వ్యాప్తికి ముందు కూడా ఒంటరితనం తీవ్రమైన సమస్య. ప్రస్తుతం ఒంటరితనానికి తోడు సామాజిక దూరం తోడైంది. ఇది ఇంటరితనాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. క్రైస్తవులంగా, మన పొరుగువారు ఒంటరిగా లేరని వారికి తెలియజేయడానికి మనం స్పష్టమైన మార్గాల్లో వారిని చేరుకోవాలి.

ఒక విషయం ఖచ్చితంగా చెప్పవచ్చు - ఇది సాక్ష్యాన్ని లేవనెత్తడానికి సరైన సమయం. దేవుడు మనలను పిలచిన పనిని చేయడానికి, సాక్ష్యాన్ని లేవనెత్తడానికి కోవిడ్ అంతమయ్యే వరకు వేచి ఉండనవసరవం లేదు. వినూత్న పద్ధతుల ద్వారా సాక్ష్యాన్ని లేవనెత్తాలి. మన ప్రణాళికలు, వ్యూహాలు మారవచ్చు, కానీ లెక్కలేనన్ని అవకాశాలు మన ముందు ఉన్నాయి. మహమ్మారి మన అవకాశాలను పెంచింది. ఇతరుల కన్నీటి గాథలు వినడం, ఓదార్పునిచ్చే మాటను చెప్పడం, కొరత ఉన్నవారికి ఆహారం లేదా అవసరాలను అందించడం, కష్టపడుతున్నవారికి మనవంతు సహాయం చేయడం సాక్ష్యం లేవనెత్తడంలో భాగమే. కోవిడ్ రహిత ప్రపంచం కోసం మనం ఎంత కాలం ఖాళీగా వేచి ఉంటామో, అంత ఎక్కువగా అవకాశాలను కోల్పోతాం. తెలివిగా, జాగ్రత్తగా ఉండడం తప్పు కాదు కాని స్తబ్దుగా ఉండకూడదు.

ఏ సమయంలోనైనా, మన కోసం, మన రక్షణ కోసం అంతటినీ త్యాగం చేసిన దేవునికి తగిన సాక్షులుగా ఉండడానికి కృషి చేద్దాం.

- కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు
UESI తెలంగాణ

Volume V - Issue II, February 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| అంతరాలను అంతం చేద్దాం | 4 |
| మీరు నాకు సాక్షులు | 7 |
| భరోసానిచ్చే బాంధవ్యం | 10 |
| ఎక్స్‌ప్రెసివ్ ఇన్‌డివిడ్యువలిజం | 12 |
| ఏదీ సాక్ష్యం | 15 |
| అహరోను | 21 |
| ఐడెంటిటీ క్రైసిస్ | 25 |
| సవాలుతో కూడిన సాక్ష్యం | 27 |

## EDITORIAL BOARD
Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt. Dept. Secretary: Mr. T. Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
**Note:** This account is only for VV & Literature purchases

### Themes for

**Mar'22** - **Excellence**
**Apr'22** - **The Cross of Christ**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## East Division DT Camp Report Hyderabad January 7-10, 2022

Praise God for the 24 new students who attended and decided to follow Jesus.

Praise God for protecting the DT delegates from Covid during and after camp.




**If you give it to God, He transforms your test into a testimony, your mess into a message, and your misery into a ministry.**

**- Rick Warren**

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)
విద్యార్థులకు - రూ. 150/-
గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-
హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-
సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)
ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



# అంతరాలను అంతం చేద్దాం

– మంజుల లాజరస్

అజయ్, వినయ్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్, హాస్టల్ మేట్స్ కూడా. ఇద్దరు ప్రక్క రూమ్స్‌లోనే ఉంటారు. క్రైస్తవేతర నేపథ్యం నుండి వచ్చిన అజయ్ స్నేహశీలి, అందరితో కలిసి మెలిసి ఉంటాడు. విశ్వాసుల కుటుంబంలో పుట్టి పెరిగిన వినయ్‌కు దైవ భయం, భక్తి ఎక్కువ. పదవ తరగతిలోనే యేసు క్రీస్తును వ్యక్తిగతంగా తెలిసికొన్న వినయ్‌కు తన తోటి స్నేహితులకు యేసును పరిచయం చేయాలనే ఆశ, ఆసక్తి, అభిలాష ఎక్కువ. తను సహితం స్నేహశీలి కావడంతో ఇద్దరికీ జత కుదిరి స్నేహం బలపడింది.

సువార్త ప్రకటించే అవకాశం కోసం ఎదురు చూస్తూ ప్రార్థిస్తున్నాడు వినయ్. అనుకోకుండా ఒకరోజు ఇద్దరు కలిసి ఆటలాడే మైదానంలో కూర్చొని సంభాషించుకునే సందర్భంలో “అవునూ! నీకు ఏ దేవుడంటే ఇష్టం?” అని అకస్మాత్తుగా అడిగాడు వినయ్ అజయ్‌ని. అజయ్ ఒక చిరునవ్వు నవ్వి అందరి దేవుళ్ళు నాకిష్టమే. యేసు కూడా ఇష్టమే. నేను చదివిన స్కూల్లో ప్రతి సంవత్సరం క్రిస్మస్‌ను చాలా వేడుకగా చేసే వాళ్ళు. రుచికరమైన కేక్, చిన్న చిన్న బహుమానాలు ఇచ్చే వాళ్ళు. చాలా ఎంజాయ్ చేసేవాడిని అన్నాడు అజయ్.

దేవుని పట్ల నమ్మకాలనేవి వ్యక్తులు పెరిగే వాతావరణం, తలిదండ్రుల పెంపకం, వారి ప్రభావం, సమాజం నుంచి నేర్చుకునే అనుభవాల నుండి ఏర్పడుతుంటాయి. కొన్ని సార్లు అవి లోతైన ముద్రలుగా ఏర్పడి, నిర్దిష్టమైన, దృఢమైన ఒప్పుదలలుగా మారిపోతాయి. సువార్తను ప్రకటించి, ప్రభువు ఆజ్ఞను నెరవేర్చాలనే తపన కలిగి ఉండడమే కాదు దానికి అవసరమైన సిద్ధపాటు, వాక్య జ్ఞానం, నైపుణ్యం, వ్యక్తుల విభిన్న దృష్టి కోణాల పట్ల అవగాహన అవసరం.

సువార్త ప్రకటించడంలో యేసు చూపిన మాదిరి

> **“ అవతలి వ్యక్తి దేవుడు, జీవితం ప్రాధాన్యతలు, అవసరాల పట్ల అవగాహనను కొంతైనా తెలిసికోకుండా సువార్త సందేశం పంచడం, ప్రకటించాలి కాబట్టి ప్రకటించినట్టే ఉంటుంది.**

వేరు. కేవలం ఒక్క పద్ధతికి పరిమితం కాకుండా విభిన్న పద్ధతులలో ఎంతో సహజంగా ఆయన వ్యక్తులతో సంభాషించేవాడు. (మార్కు 10:18-21). ప్రతి చర్చ వినూత్నంగా ఉండేది. వ్యక్తుల ఆలోచన దృక్పథానికి, అవసరాలకు తగినట్లు సందేశాన్ని పంచేవాడు. ఈ క్రమం లోపించడం వలనే కావచ్చు సువార్త ప్రకటనలో అనేక తరుణాలలో, సంభాషణ ఆగిపోయిన సందర్భాలు ఉంటాయి. అవతలి వ్యక్తి దేవుడు, జీవితం ప్రాధాన్యతలు, అవసరాల పట్ల అవగాహనను కొంతైనా తెలిసికోకుండా సువార్త సందేశం పంచడం, ప్రకటించాలి కాబట్టి ప్రకటించినట్టే ఉంటుంది.

పౌలు కొరింథీయులకు వ్రాస్తూ 'క్రీస్తుకు రాయబారులం' మనమే అంటాడు (2 కొరింథీ 5:20). మొదటి శతాబ్దంలో యేసు క్రీస్తు సువార్తను ప్రకటించినట్లే ప్రస్తుతం ఆయన వచ్చి చేయడు. ఒక విధంగా మనమే అందరికి ప్రతినిధులం (యేసు క్రీస్తులం). దీనికి, మనం అవసరమైన బాధ్యత, అమోఘమైన ఆధికత్యను కలిగిన వాళ్ళం. కాబట్టి ఈ అంశంలోనూ 'ఆయన అడుగుల్లోనే నడుద్దాం' (1 పేతురు 2:21). యేసు సువార్త పంచుకున్న అనుభవాలలో సమరయ స్త్రీతో చేసిన సంభాషణ ఒక అరుదైన, అద్భుతమైన నమూనా. ఎంతో సహజమైన వాతావరణంలో, సానుకులంగా, ఒకరికొకరు ఆలోచనలు/అభిప్రాయాలను పరస్పరం పంచుకుంటూ కొనసాగిన సంభాషణ (యోహాను 4:4-26). దీనిని లోతుగా అధ్యయనం చేస్తే వ్యక్తులకు శారీరక అవసరాలు, జాతిపరమైన నేపథ్యాలు (యూదుడు/సమరయ స్త్రీ), లింగ వివక్ష (పురుషుడు/స్త్రీ), వ్యక్తిగత సంబంధాలు, స్నేహాలు (పురుషులతో సాంగత్యం), మానసిక అవసరాలు (బాధలు, గుర్తింపు) మొదలైన వాటి పట్ల ఎంత బలమైన అభిప్రాయాలు ఉండగలవో స్పష్టమవుతుంది. అటువైపు నుంచి యేసు ప్రశ్నలకు ఎటువంటి శక్తివంతమైన స్పందనలు వెలువడినా, యేసు దానికి తగినట్టుగానే ప్రశాంతంగా జవాబిచ్చాడు. చేపలు పట్టేవాడు చేపలున్న చోటికే వెళ్ళాలని అన్నట్టు, సమరయ స్త్రీ జీవితం పట్ల శ్రద్ధ, ఆసక్తి చూపిన యేసు ఆమె ప్రాంతానికే వెళ్ళాడు. గాస్పల్ ఈవినింగ్స్, ఇవాంజలిస్టిక్ క్యాంపులకు ప్రభువు తెలియని మన స్నేహితులు, విద్యార్థులను పిలిచి అనేక మారులు సంతృప్తి పడిపోయాం. కానీ క్రొత్త నిబంధన సువార్త ప్రకటనలో యేసు క్రీస్తు, అపొస్తలులు ఎక్కువ శాతం వ్యక్తిగత సువార్తనే చేశారు. అవకాశాలున్నప్పుడు వినియోగించుకోలేకపోయాం, ప్రస్తుతం పరిస్థితులు పరిమితమయి పోయాయి.

మనం సువార్త ప్రకటించే వ్యక్తి అభిప్రాయాలు తెలుసుకోవాలంటే, మొదటిగా వాళ్ళ ప్రత్యేక ఆసక్తిని తెలుసుకోగలగాలి. యేసు సమరయ స్త్రీకి నీళ్ళమ్మని అడగడంతో సంభాషణ ఆరంభమయింది. 'దాహానికి నీళ్ళడగడం' మనకు అంత ప్రధానమైన విషయం కానట్లు కొట్టిపడేస్తాం. మనం వ్యక్తిగత సువార్త చేయాలనుకున్న వ్యక్తి అభిప్రాయాలు, ఆలోచనలకంటే మనం చెప్పాలనుకునే అంశమే మనకు ముఖ్యం. దేవుడిచ్చిన అవకాశాలను దుర్వినియోగం చేసికోవడానికి ఇదొక కారణం కాబట్టి దేవుని చేతిలో సాధనాలుగా, సానుకూల దృక్పథంతో, సహన స్వభావంతో అవతలి వ్యక్తి ఉద్దేశాలను వ్యక్తం చేసే అవకాశాన్ని స్వేచ్ఛగా కల్పించాలి.

యేసు క్రీస్తు కేవలం ఆ స్త్రీతో సంభాషించడం ద్వారా సామాజిక, మతపరమైన, జాతి, రాజకీయ ఆవరోధాలను కూల్చివేశాడు. యేసు క్రీస్తులో ఆ స్త్రీ చిత్తశుద్ధిని, యదార్థత, ఆమె పట్ల నిజమైన శ్రద్ధను చూడగలిగింది. మనకు ఎంతో కాలంగా పరిచయమున్నవారు, స్నేహితులు, రూమ్ మేట్స్, క్లాస్ మేట్స్, మన అనుదిన జీవితాన్ని తెరిచిన పుస్తకంలా చదువుతారు. మన దినచర్యలో మనం చేసే పనులు, ప్రాధాన్యతలు, మన విలువలు, జీవితం పట్ల మన దృక్పథం, నిజాయితీతో కూడిన మన దైవభక్తి ప్రస్ఫుటంగా వ్యక్తమవుతుంటాయి.

వాళ్ళ పట్ల మనం చూపే వైఖిరి, పరిస్థితుల పట్ల మన ప్రతిస్పందన, జీవన ఒత్తిడిలో మన కనుపరచే ప్రశాంతత, సంతృప్తి వాళ్ళ మదిలో ప్రశ్నలు రేకెత్తిస్తాయి. ఈ సానుకూల, ప్రతికూల స్పందనలు మనపై ఒక నిర్దిష్ట అభిప్రాయాలను ఏర్పరచుకోవడానికి దోహదపడతాయి.

అవకాశం వచ్చినప్పుడు మన పంచుకునే

సందేశానికి స్పందించి వాళ్ళ భావాలను, సమస్యలను, ఆనందాలను, దు:ఖాలను పంచుకోవడానికి కొంత ఇష్టపడతారు. అంతేకాదు, విమానానికి రెండు రెక్కలున్నట్లు మనం పంచుకునే సందేశం ఎంత ప్రభావితంగా ఉండాలో మన జీవన శైలి కూడా అంతే ప్రభావం చూపేదిగా ఉండాలి.

సమరయ స్త్రీని నీళ్ళడగడం ద్వారా యేసు ఆమెలో ఒక ప్రశ్నను రేకెత్తించాడు. ఇది సంభాషణ ముందుకు కొనసాగడానికి ఎంతో సహాయపడింది. ప్రస్తుతం ఆయన, ఆమె ఆత్మీయ, నైతిక అవసరాలను ఆమె గుర్తించేలా, ఆయనెవరో ఆమె గ్రహించేలా సమాచారాన్ని అందిస్తున్నాడు. ఆయన ఇచ్చిన జవాబు "నీవు దేవుని వరమును నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు, ఆయన నీకు జీవజల మిచ్చుననెను''. ఆ స్త్రీ ప్రాథమిక అవసరానికి సంబంధం చూపడమే కాదు ఆ అవసరాన్ని తాను తీర్చగలగిన సామర్థ్యం, ఆసక్తి ఉందని తెలియచేయడం, సౌవార్తీకరణ చేసేటప్పుడు పురిగొల్పే ప్రశ్నలు వేయడం, సందర్భానుసారంగా అవతలి వ్యక్తి అవసరాలకు అనుగుణంగా వాక్య సందేశాన్ని అందించడం చేయాలి. యేసు ఆమెకు అవసరమైనంత సమాచారాన్ని అందించాడు. ఆ స్త్రీ జీవజలాల కోసం ఎంతో ఉత్సుకత చూపినా, చెప్పదలచినదంతా ఆమె ముందుంచలేదు. ఆమె మానసికంగా ఆమోదించ డానికి సిద్ధపడేకొలది ఆయన తనను గురించి మరిన్ని క్రొత్త అంశాలు అందించాడు. ఆ స్త్రీ ఉత్సాహం, ఆసక్తి తారాస్థాయికి చేరినప్పుడు తాను 'మెస్సీయ' అనే సత్యాన్ని బయలుపరచాడు.

ఈ సంభాషణ అంతటిలో ఆయన ఆమె పట్ల ఏ సందర్భంలోనూ ఎటువంటి భావోద్రేకాలు వ్యక్తం చేసి, ఆమె జీవనశైలిని ఖండించినట్లుగా చూడం. పరిసయ్యులు, యేసును పట్టుకోవాలనే ప్రయత్నంలో వ్యభిచారంలో పట్టుబడ్డ స్త్రీని తీసుకొని వచ్చినప్పుడు యేసు చెప్పిన మాట "నేనును నీకు శిక్ష విధింపను, నీవు వెళ్ళి ఇకను పాపము చేయకు", ఆయనకు వ్యక్తుల పట్ల గల ప్రేమ, కనికరం వ్యక్తం చేస్తుంది. పరిశుద్ధుడైన యేసు, తన పవిత్రతను సమరయ స్త్రీ ముందు కనపరచడానికి ఏ మాత్రం ప్రయత్నించలేదు. విశ్వాసులమైన మనం అనేక సందర్భాలలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మనమెంత విభిన్నమైన విలక్షణమైన వాళ్ళమో చూపడానికి ప్రయత్నిస్తుంటాం. "వినిగర్‌తో కంటే తేనెతోనే ఎక్కువ ఈగలను పట్టుకోగలం".

త్యాగపూరితమైన యేసు ప్రేమను, దానిని అనుభవించని వారికి అందించినప్పుడు, వాళ్ళు అందుకోగలిగిన సామాన్య రీతిలో, ప్రేమపూర్వకంగా, ప్రార్థనా వైఖరితో, పరిశుద్ధాత్మ సహాయంతో పంచుకోవాలే తప్ప, సంభాషణలో మనమెంత నైపుణ్యంగా మాట్లాడాం, ఎంత లోతైన అంశాలు చర్చించామని కాదు. మన సంభాషణలో వారి పట్ల ఆసక్తి, వారి అవగాహనకు అవసరమైన సందేశం, ఖండించక కనికరం చూపే వైఖిరి, ఏ నేపథ్యం నుంచి వచ్చిన వారినైనా యేసువైపుకు ఆకర్షిస్తుంది.

**మంజుల లాజరస్,** రిటైర్డ్ స్టాఫ్, యుఇయస్ఐ, విజయవాడ

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## వార్తలు

**పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.. అసిస్టెంట్ ఇంజనీర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.**

**మొత్తం పోస్టుల సంఖ్య:** 105

**పోస్టుల వివరాలు:** కంప్యూటర్ సైన్స్ –37, ఎలక్ట్రికల్ – 60, సివిల్ – 04, ఎలక్ట్రానిక్స్ –04.

**అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రికల్/సివిల్ /ఎలక్ట్రానిక్స్ సబ్జెక్టుల్లో ఫుల్ టైం బీఈ/బీటెక్/ బీఎస్సీ(ఇంజనీరింగ్) ఉత్తీర్ణులవ్వాలి. వాలిడ్ గేట్ 2021 స్కోర్ ఉండాలి.

**వయసు:** 31.12.2021 నాటికి 28ఏళ్లు మించకుండా ఉండాలి.

**వేతనం:** ట్రెయినింగ్ పీరియడ్‌లో నెలకి రూ.40,000ఇతర అలవెన్సులు చెల్లిస్తారు. విజయవంతంగా ఏడాది ట్రెయినింగ్ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు(ఇంజనీర్ ఈ 2 స్కేల్) నెలకి రూ.50,000 నుంచి రూ.1,60,000 ఇతర అలవెన్సులు అందజేస్తారు.

**ఎంపిక విధానం:** గేట్ 2021 మెరిట్ స్కోర్, బిహేవియర్ అసెస్‌మెంట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 20.02.2022

**వెబ్‌సైట్:** http://www.powergrid.in/



# మీరు నాకు సాక్షులు

– రవి కుమార్

**చా**లా కాలం క్రిందట వియత్నాంలో జరుగుతున్న ఒక పరేడ్‌లో, పూర్వం సైన్యంలో పనిచేసిన ఒక ముసలి సైనికుడు ఒక గొప్ప బ్యానర్‌ను మోసుకుంటూ, ప్రదర్శిస్తూ పోతున్నాడు. ఒక న్యూస్ రిపోర్టర్ ఆ సైనికున్ని మీరు ఇంత ముసలితనంలో ఈ బ్యానర్ మోసుకుంటూ ఎందుకు ఇంత దూరం, కాలినడకన ప్రయాణం చేస్తూ ప్రదర్శిస్తున్నారని అడిగాడు. ఆ ముసలి సైనికుడు ఆ బ్యానర్‌లో వ్రాయబడి ఉన్న ఒక పేరును చూపిస్తూ కన్నీరు కారుస్తూ దుఃఖపడడం ప్రారంభించాడు. వెంటనే ఆ పేరును జూమ్ చేసి దగ్గరికి చూసారు. ఈ పేరు గల వ్యక్తి నేను జీవించడం కొరకు చనిపోయాడు. నేను సంతోషంగా ఉన్నానంటే అందుకు కారణం అతని త్యాగమే. అందుకే అతని బట్టి సంతోషిస్తూ, అతనిని అందరికి ప్రదర్శించడానికి ప్రయాసపడుచున్నానని చెప్పాడు.

“మీరు నాకు సాక్షులు” (లూకా 24:48, యోహాను 15:27) అని యేసు శిష్యులను ఏర్పరచినప్పుడు, భవిష్యత్తును తొంగిచూస్తూ దేవుని ప్రత్యక్షతను మనుష్యులకు తెలియజేయాలని వారిని ఆహ్వానించాడు.

> “ వివిధ ప్రాంతాల్లో, దేశాల్లో మరియు అనేక మంది అధికారులు, సమూహాలు, శత్రువులు ముందు సయితము యేసును గూర్చి సాక్షమిచ్చి, దేవుని ఉద్దేశ్యాలను నెరవేర్చారు.

శిష్యులైతే ఆనందంతో ఆయన గురించి “మేము సాక్షులం” (అపో 2:32, 3:15) అని చెప్పారు. వివిధ ప్రాంతాల్లో, దేశాల్లో మరియు అనేక మంది అధికారులు, సమూహాలు, శత్రువులు ముందు సయితం యేసును గూర్చి సాక్ష్యమిచ్చి దేవుని ఉద్దేశ్యాలను నెరవేర్చారు. సమూహంగా సాక్ష్యమిచ్చారు, వ్యక్తిగతంగా సాక్ష్యమిచ్చారు. ఒకేసారి అనేక మంది ఎదుట సాక్ష్యమిచ్చారు మరియు ఒక్కొక్కరికి సాక్ష్యమిచ్చారు. సామాన్యమైన వ్యక్తులు క్రీస్తును గూర్చి సాక్ష్యమివ్వడానికి పరిశుద్ధాత్మ దేవుడు అప్పటినుండి ఇప్పటివరకూ బలపరస్తూ నడిపిస్తూ ఉన్నాడు.

**అపొస్తలులు ఇచ్చిన సాక్ష్యంలో ప్రాముఖ్యమైన అంశాలు:**

1. ప్రార్థన వారికి సహాయకరం కాదు గాని ప్రార్థనే వారి ప్రధాన అంశం మరియు మొట్టమొదటి ప్రయత్నం.
2. పునరుత్థానం పొంది సజీవునిగా తనను తాను మనుష్యులకు కనపరచుకొనిన యేసును గూర్చి చెప్పడం వారి ప్రధాన సందేశం (అపో 3:15).
3. మనుష్యులచేత తృణీకరించబడి, సిలువ వేయబడిన ఈ యేసును దేవుడు ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించాడని సాక్ష్యమిస్తూ, యేసే క్రీస్తని ఋజువు చేసారు. ఈ సంగతి ఇశ్రాయేలు వంశమంతయు సవివరంగా తెలిసికోవాలని చెప్పారు (అపో 3:36).
4. యేసు నామముననే గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేమని ప్రకటించారు (అపో 4:12)

**ప్రతి ఒక్కరూ ఒక సాక్షిగా నిలువబడ్డారు**

1. మూడు వేల మందిని ఒకే సారి ప్రభువు వద్దకు నడిపించినప్పటికిని పేతురు, యోహానులు వ్యక్తిగతంగా పుట్టినప్పటి నుండి కుంటివాడై అవస్థలో ఉన్న, శృంగారమను దేవాలయం దగ్గర భిక్ష మడుగుచుండే వానిని గమనించారు. తమ యొద్ద ఉన్న యేసును అతనికి అందిస్తూ, “యేసు నామమున” అతని స్వస్థపరచుట ద్వారా ఆ నామమును గూర్చి సాక్ష్యమిచ్చారు. స్వస్థపరచపడిన ఆ వ్యక్తి మోస్ట్ పబ్లిక్ స్పాట్-టెంపుల్ గేట్ దగ్గర ఒక సాక్షిగా నిలిచాడు.
2. స్తెఫను బలంతో, కృపతో నిండిన వాడై మహత్కార్యాలు, సూచకక్రియలు చేస్తూ అనేకులకు సాక్ష్యమిచ్చాడు (అపో 6:8-15). అతని ముఖం దేవదూత ముఖం వలే ప్రకాశమానంగా ఉంది. అతనిని ప్రేరేపించిన ఆత్మను అక్కడి వారు ఎదిరించలేక పోయారు. మాటలాడుటకు పరిశుద్ధాత్ముడు అతనికి ఎంతో జ్ఞానమును, శక్తిని ఇచ్చాడు.
3. ఫిలిప్పు: సమరయ పట్టణం వరకు వెళ్లి క్రీస్తును ప్రకటించాడు. అతని ద్వారా జరిగిన పరిచర్యను బట్టి ఆ పట్టణమంతటిలో మిగుల సంతోషం కలిగింది (అపో 8:8). దేవుని చేత నడిపింపబడిన వాడై గాజాకు పోవు అరణ్య మార్గమున నిలిచాడు. అపో 8:29, దేవుని ఆత్మ ఫిలిప్పుతో నపుంసకుని రథం దగ్గరికి వెళ్లి ప్రకటించమని నడిపించాడు. అతడు విని బాప్తిస్మం పొందిన తర్వాత ప్రభువు ఆత్మ ఫిలిప్పును అక్కడ నుండి తీసికొనిపోవడం గమనించగలం.
4. పేతురు: కొర్నేలి, అతని ఇంటి వారికి, స్నేహితులకు, అతని బంధువులకు పేతురు సాక్ష్యమిచ్చాడు. దేవుని ఆత్మ పేతురుతో కోర్నేలి ఇంటికి వెళ్ళమని చెప్పి పంపించి అక్కడి వారందరినీ ఆకర్షించాడు (అపో 10:19).

**పరిశుద్ధాత్ముని సహాయం**

1. ప్రపంచమంతటా ఆది అపొస్తలులు యేసుకు సాక్ష్యులైయుండటానికి వారికి పరిశుద్ధాత్ముడు అనుగ్రహింపబడినాడు. పరిశుద్ధాత్ముడు ధైర్యమును, బలమును ఇచ్చాడు. ఎలా వెళ్ళాలో, ఎక్కడికి వెళ్ళాలో, ఎలా మాట్లాడాలో మొదలగు వాటిలో ప్రతి సమయంలో నడిపించాడు (అపో 1:8).
2. వివేకం నిచ్చాడు, తర్కించే జ్ఞానం నిచ్చాడు (అపో 14:3).

3. అనేకమైన అద్భుతాలను, మహాత్కార్యాలను మరియు సూచక క్రియలను జతచేసాడు (అపో 6:8, 8:6-7).
4. కొన్నిసార్లు ఆటంకపరిచాడు. సరైన సమయాన్ని తెలియజేసాడు (అపో 16:7).
5. ఎదుటి వారిలో విశ్వాసముందో లేదోనని గ్రహించుటకు పరిశుద్ధాత్ముడు జ్ఞానమిచ్చాడు (అపో 14:9).
6. తన్ను ఎదిరిస్తున్న వారెవరో కూడా పరిశుద్ధాత్ముడు శిష్యులకు తెలియజేసాడు (అపో 7:51)
7. గొప్ప శ్రమలు కలిగినా శిష్యులు పరిశుద్ధాత్మతో నింపబడినవారై ధైర్యంగా బోధించారు (అపో 4:31).
8. సంఘం క్షేమాభివృద్ధి పొందుచూ సమాధానంతో ఉండునట్లు తన ఆదరణతో నింపాడు (అపో 9:31, 13:52).
9. అన్యుల వద్దకు, ఇతర ప్రాంతాలకు శిష్యులను పంపాడు.
10. భక్తిపరులు ఉంటారు కానీ వారికి రక్షణ ఉండదు. వారికి సువార్తను అందించే పనిని ఆయన తలపెట్టి రక్షించాడు (అపో 10:2).

**శిష్యులు ఎదుర్కొన్న సమస్యలు మరియు పరిశుద్ధాత్ముని సహాయం**

1. యేసు నామంలో ప్రకటించకూడదని అక్కడి అధికారులు ఖండితముగా ఆజ్ఞ ఇచ్చారు. దేవునికి భయపడుట న్యాయమని ఎంచి పరిశుద్ధాత్మ సహాయంతో సాక్ష్యమిస్తూనే ఉన్నారు (అపో 4:19).
2. సిలువ వేయబడిన వ్యక్తిని ప్రకటించడం ఇతరుల దృష్టికి వెర్రితనంగానే ఉంది.
3. ప్రజలు యేసు అను పేరును పలకడానికి, వినటానికి కూడా ఇష్టపడలేదు. అయినా, శిష్యులు ఎంతో ధైర్యంగా ఆ నామమును గురించి సాక్ష్యమిచ్చారు (అపో 4:17, 5:27).
4. యేసును గురించి చెబితే దయ్యాలను, అన్యదేవతలను ప్రకటిస్తున్నారని వినినవారు వ్యతిరేకించారు (అపో 17:18). అయినా, పౌలు బోధించినప్పుడు ఏథెన్సు వారిలో కొద్దిమంది విశ్వాసముంచారు.

**వ్యక్తిగతంగా సాక్ష్యమివ్వడంలో మనకు వచ్చే సందేహాలు**

1. పరిశుద్ధ లేఖనాలను గురించి చెప్తే ఇతరులు నమ్ముతారా? వాక్యమే సత్యమని చెప్తే వాళ్ళు అంగీకరిస్తారా?

"...ఒకరిని లేఖనముల విషయములో ఒప్పించడం పరిశుద్ధాత్ముని పని..."

2. నా జీవితంలో వచ్చిన మార్పును, నా వ్యక్తిగత సాక్ష్యాన్ని నేను ఎలా చెప్పాలి?

ఎ) "యేసు సిలువలో రక్షణ కార్యాన్ని జరిగించాడు, పరిశుద్ధాత్ముడు దానిని వాక్యంలో వ్రాయించాడు, నేను దానిని హృదయమందు విశ్వసించాను" అని చెప్పాలి.

బి) "నా జీవిత చరిత్ర, వింటున్న వారి జీవిత చరిత్ర మరియు యేసు జీవిత చరిత్ర"ను చెప్పాలి.

అన్ని ప్రశ్నలకు యేసే జవాబు. రక్షణ విషయంలో కలిగే సందేహాలకు యేసే జవాబని ప్రకటించాలి.

**ముగింపు**

యేసు మన ద్వారా తన కృపా వాక్యమునకు సాక్ష్యం ఇప్పించుటకు మనల్ని ఏర్పరచుకొన్నారని గమనించాలి (అపో 14:3).

మనం మరి ఎక్కువగా బలపడాలి (అపో 9:22), బహు బలంగా సాక్ష్యమివ్వాలి, దేవుని హస్తం మనల్ని బలపరుస్తుంది (అపో 4:33), ప్రభువును ఆనుకొని ధైర్యంగా సాక్ష్యం ఇవ్వాలి (అపో 11:21). పరిశుద్ధాత్మ దేవుని సహాయం, నడిపింపు మరియు బలంతో మనం సాక్ష్యమిస్తే వినువారిలో రక్షణ కార్యం జరుగుతుందనే దృఢ విశ్వాసముండాలి (అపో 14:3). మన కొరకు చనిపోయి మనకు జీవాన్నిచ్చిన సర్వలోక రక్షకుడైన యేసును ప్రదర్శించడానికి, ఆయన గురించి సాక్ష్యమివ్వాలనే ఏకైక ఆశను కలిగియుందాం.

**Bibliography:**

1. Unstoppable Gospel by Gregg Matte
2. An article "Five truths about Witnessing" by David Schrock

**రవి కుమార్,** స్టాఫ్, హైదరాబాద్



# భరోసానిచ్చే బాంధవ్యం

– రాజ్ కుమార్

ఎం.ఎస్ ధోని బయోపిక్ అన్‌టోల్డ్ స్టోరీ సినిమాలో నటించి దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నాడు బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్. 21 జనవరి 1986లో బీహారులోని పాట్నాలో జన్మించాడు. అతను 2008లో ఇంజినీరింగ్ విద్యను మధ్యలోనే వదిలిపెట్టి నటనపై ఉన్న మక్కువతో సినీరంగంలో ప్రవేశించి అనేక సినిమాల్లో నటించి బాలీవుడ్‌లో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. తన ఉత్తమ నటనకు ప్రతిఫలంగా అవార్డులు కూడా అందుకున్నాడు. ముంబైలోని విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌లో తన గర్ల్ ఫ్రెండ్ రియా చక్రవర్తితో కలిసి జీవించాడు. స్నేహితులతో పార్టీలు, మందు, డ్రగ్స్ అంటూ జల్సా చేశాడు. కానీ 14 జూన్ 2020న తన అపార్ట్‌మెంట్‌లో ఉరివేసుకుని చనిపోయాడు. అయినా ఇప్పటికీ ఏదో ఒక విధంగా వార్తల్లో నిలుస్తూనే ఉన్నాడు.

భవిష్యత్తు గురించిన భయం, ప్రేమ వైఫల్యం తన జీవితాన్ని అభద్రతాభావంలోనికి నెట్టి నిరాశకు, క్రుంగుబాటుకు లోనయ్యేటట్లు చేయడంవల్ల ఆత్మహత్య చేసుకున్నాడు. విలాసవంతమైన జీవితం, పేరు ప్రఖ్యాతులు, గర్ల్ ఫ్రెండ్, స్నేహితులు తన జీవితంలో భద్రతను నిజమైన ప్రేమను ఇవ్వలేక పోయారు.

## సమస్య

నేటి దినాల్లో ఖరీదైన సెల్ ఫోన్స్, బ్రాండెడ్ వస్తువులు, విలాసవంతమైన జీవితం, జీవితానికి భద్రత, భరోసా ఇస్తాయని ఊహించుకుంటూ భ్రమలో బ్రతుకుతున్నారు. అది నిజం కాదని తెలిసి అసంతృప్తి, అభద్రతాభావంతో జీవిస్తున్నారు. మనం పెట్టే వీడియోస్, ఫొటోస్‌కు ఎక్కువ లైక్స్, వ్యూసు ఉంటే గొప్పగా ఊహించుకుంటున్నారు. ఇతరులు మనల్ని గుర్తించడంలో తమ తృప్తిని, భద్రతను వెతుక్కుంటు న్నారు. తమ భద్రతను, ప్రేమను స్నేహితులు, పార్టీలు మరియు బాయ్ ఫ్రెండ్ లేదా గర్ల్ ఫ్రెండ్ బంధంలో వెదకుతున్నారు. కానీ దానిని పొందలేకపోతున్నారు. ప్రేమ, భద్రత మరియు సంబంధాలనేవి మానవ జీవితానికి చాలా ఆవశ్యకమైనవి. అందుకే వాటిని పొందడం ద్వారా మాత్రమే జీవితానికి సంతృప్తి, సార్థకత వస్తుంది.

## సమస్యకు కారణం

మానవ జీవితంలో తృప్తి లేకపోవడానికి ప్రధానమైన కారణం చెడు లేక పాపం. పాపమంటే "సృష్టికర్త, పరిశుద్ధుడు, ఒక్కడైయున్న దేవుడు చేయమని చెప్పింది చేయకపోవడం మరియు చేయవద్దన్నది చేయడమే" అని దేవుడు తనను తాను మానవులకు తెలియపరచుకొన్న పవిత్ర గ్రంథం బైబిల్

> “ యేసు క్రీస్తు మాత్రమే మన పాపములను క్షమించి మనశ్శాంతిని అనుగ్రహించి భవిష్యత్ జీవితానికి భరోసాను భద్రతను అనుగ్రహించగలడు.

చెబుతుంది. దేవుని సృష్టిలో మానవుడు ఎంతో ప్రత్యేకంగా సృష్టించబడ్డాడు. మానవునికి సృజనాత్మకత, భావవ్యక్తీకరణ, నైతిక విలువలు, స్వేచ్ఛ మరియు ఎంపిక చేసుకోవటం అనే లక్షణాలు కలిగిన వ్యక్తిగా సృష్టించాడు. దేవునితో స్నేహం చేస్తూ ఆనందంగా భద్రంగా సంతృప్తితో జీవించేవాడు మానవుడు.

అయితే మానవుడు తన స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకొని దేవునికి అవిధేయుడై దేవుని నుండి వేరైపోయాడు. తల్లి ఒడిలో బిడ్డ ఎలా సుఖంగా, ఆనందంగా, భద్రంగా ఉంటుందో సృష్టికర్తయైన దేవుని యొద్ద మానవులు అలా భద్రంగా, ఆనందంగా ఉండేవారు. అయితే, పాపం చేసి ఆ భద్రతను, ఆనందాన్ని, సంతృప్తిని పోగొట్టుకున్నారు. అశాంతి, అభద్రత, అసంతృప్తి, మరణం మరియు మరణానంతర జీవితం గూర్చిన భయమనేవి పాపం యొక్క పర్యవసానంగా సంక్రమించాయి.

మానవులు తాము పోగొట్టుకున్న సంతృప్తిని, భద్రతను లోకంలో ఉండేవాటిలో, కొందరు చెడు సంబంధాల్లో, మరికొందరు ఖరీదైన బ్రాండెడ్ వస్తువుల్లో వెదకుతున్నారు. కానీ వారు ఆశించినది పొందలేకపోవడం వలన బ్రతుకు భారంగా మరింత దుర్భరంగా మారింది.

### సమస్యకు పరిష్కారం

“ప్రతి వ్యక్తి హృదయంలో భగవంతుని ఆకారపు శూన్యత ఉంటుంది మరియు దానిని సృష్టించబడిన ఏ వస్తువుతోనూ పూరింపలేం. అది దేవుని ద్వారా మాత్రమే నింపబడుతుంది, యేసుక్రీస్తు ద్వారా తెలియచేయబడుతుంది” అని పాస్కల్ చెప్పాడు.

కాబట్టి మళ్లీ దేవుని దగ్గరకు వెళ్లి మనం ఆయనకు విధేయత చూపించడం ద్వారా మాత్రమే దానిని మరలా పొందగలం. కానీ అలా విధేయత చూపించడ మనేది మానవ జీవితానికి అసంభవమైనదే. అందుకే మన ప్రయత్నాలతో దేవుని చేరుకోలేకపోతున్నాం.

అందుకే మానవ జీవితంలోని అశాంతి, అభద్రత, అసంతృప్తికి కారణమైన పాపమును క్షమించి మనతో తిరిగి సంబంధం పెట్టుకోవడం ద్వారా వాటిని ఇవ్వడానికి దేవుడైన యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చాడు. యేసు క్రీస్తు పవిత్రంగా జన్మించి, జీవించి, మానవ పాపమును తీసివేయుటకు సిలువపై మరణించి సమాధి చేయబడి మూడవ దినమున తిరిగి లేచాడు. అందుకే యేసు క్రీస్తు మాత్రమే మన పాపములను క్షమించి మనశ్శాంతిని అనుగ్రహించి భవిష్యత్ జీవితానికి భరోసాను, భద్రతను అను గ్రహించగలడు.



**జక్కయ్య:** ఉన్నత ఉద్యోగస్తుడు, ధనవంతుడైన జక్కయ్య అనే వ్యక్తి పాపాన్ని బట్టి జీవితంలో సంతృప్తి లేక యేసును చూడాలని ఆశపడ్డాడు. యేసు ఆయనను కనుగొని పాప జీవితాన్ని మార్చి జీవితానికి సంతృప్తిని, వరమార్థాన్ని అనుగ్రహించాడు.




**సమరయ స్త్రీ:** నైతికంగా పతనమైన జీవితం కలిగి సమాజముచేత తృణీకరింపబడి అసంతృప్తితో జీవిస్తున్న ఒక స్త్రీని యేసు కనుగొని జీవితంలో ఉన్న పాపాన్ని తెలియపరచి ఆమె ఆధ్యాత్మక తృష్ణను తీర్చాడు. ఆమె జీవితం మార్చబడి, అనేకుల ఆధ్యాత్మిక తృష్ణను తీర్చడానికి యేసు క్రీస్తు దగ్గరకు వారిని నడిపించింది.

### ముగింపు

నేటి విద్యార్థులు శాంతి, సంతృప్తి, భద్రతను పొందడం కోసం అపేక్ష కలిగియున్నారు. అది యేసు క్రీస్తునందు మాత్రమే అనుగ్రహించబడుతుంది. దానిని క్రీస్తునందు కనుగొని అనుభవిసున్న వారు మాత్రమే ఇతరులకు దానిని తెలియజేయగలరు.

**రాజ్ కుమార్,** స్టాఫ్, వైజాగ్



# ఎక్స్‌ప్రెసివ్ ఇనడివిడ్యువలిజం

– డా. ఎరన్న బొగ్గల

ప్రశ్నల వర్షంలో తడిసి
జవాబు గొడుగు కోసం వెతుకుతుంది ఆమె.
ఇప్పుడే ఓ కొత్త సిద్ధాంతమేదో
ఆమెను సవాలు చేసినట్లుంది.

అందుకే కాబోలు మౌనంగా బస్టాప్‌లో నిలబడి ఉంది.

పేరు శాంతి. విక్రమ్‌తో పెళ్లయ్యాక హైదరాబాదులో ఉంటూ యుఇయన్ఐ పరిచర్యలో చురుకుగా పాల్గొంటుంది. తనకు ఇవాంజలిస్టిక్ బైబిల్ స్టడీ తీసుకోవడం చాలా ఇష్టం. తన భర్త చదివిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మొదటిసారిగా ఇబియస్ తీసుకోవడానికి వెళ్ళింది.

బైబిల్ స్టడీ అయ్యాకా హడావిడిగా అందరికి బాయ్ చెప్పి మెయిన్ గేట్ బస్ స్టాప్ వరకు వచ్చి ఏదో కోల్పోయినట్టు,తెలియని అసంతృప్తితో లోలోపల ఆలోచిస్తూ, పరధ్యానంలో ఉంది.

బైబిల్ స్టడీలో ఆ బెంగాలీ అమ్మాయి అడిగిన ప్రశ్నలు పదే పదే గుర్తుకు వస్తున్నాయి.

ఢిల్లీ అమ్మాయి వేసుకువచ్చిన టీ షర్ట్ పై ఉన్న

"ఫాలో యువర్ హార్ట్" అనే కోట్ కళ్ళముందు తొణికిసలాడుతుంది.

వారికి సరైన సమాధానం చెప్పలేకపోయాననే అని తన్ను తాను నిందించుకుంటుంది.

పాంథిజమ్ (Pantheism), ఏథిజమ్ (Atheism), డీజమ్ (Deism) లాంటివి విన్నాను కానీ ఇదేంటి దేవునితో సంబంధం లేకుండా ఈ వింత అభిప్రాయయలేంటో అని తనలో తాను విసుక్కుంటుంది.

ఏమీ తోచక అప్రయత్నంగా వాట్సాప్ ఓపెన్ చేసింది.

'హాయ్ డియర్! ఇబియస్ ఎలా జరిగింది?'

అంటూ విక్రమ్ మేసేజ్.

రిప్లైగా బాధాకారమైన ఈమోజీ పెట్టింది శాంతి.

వెంటనే విక్రమ్ నుండి ఫోన్.

ఏమైంది? బాగా తీసుకోలేదా? మా యూనివర్సిటీ స్టూడెంట్స్ సతాయించారా?

ఒక్క నిమిషం ఆగండి. క్యాబ్ వచ్చింది

ఎక్కాక మళ్ళీ ఫోన్ చేస్తానంటూ క్యాబ్ ఎక్కింది.

'భయ్యా... OTP 5432 అంటూ డ్రైవర్‌కి చెప్పి

విక్రమ్‌కి ఫోన్ చేసి

'మీ యూనివర్సిటీ స్టూడెంట్స్ అలా ఉన్నారేటండి?' వామ్మో కష్టం.

మనలో ప్రతి ఒక్కరికీ మానవత్వాన్ని గ్రహించడానికి ఓ సొంత మార్గం ఉందట.

దాన్ని మన చుట్టూ ఉన్నా ప్రపంచానికి నిర్భయంగా వ్యక్తీకరించాలట. దేవుడు, ఇతర మనుషుల ప్రోద్బలంతో అస్సలు బతకరాదు అంటోంది ఓ బెంగాలీ అమ్మాయి.

దేవుని కాదు మన ఆలోచనలను వెంబడించాలి. అదే జీవిత లక్ష్యంగా ఉండాలంటూ చెపుతోంది మరో అమ్మాయి.

యేసును వెంబడించండని చెప్పడానికి వెళ్లిన నేను ఏమి చెప్పాలో అర్థం కాక సందిగ్ధంలో పడిపోయానండి. 'బాగా తీసుకోలేదు' అండీ అంటూ వాపోయింది శాంతి.

'అయ్యో ఆలానా... నో ప్రాబ్లమ్! శాంతి.

మొదటి సారి వెళావు కదా. పైగా నీకు తెలియని టాపిక్ అది. వారు చెప్పే భావజాలాన్ని స్వీయ వ్యక్తీకరణ వాదం (Expressive Individualism, E.I) అంటారు. ఇది 18వ శతాబ్దం నుండి ప్రాచుర్యంలో ఉన్నట్టు ఆర్టికల్స్‌లో చదివా.

ఈ వాదం యొక్క లక్ష్యం అన్ని విషయాల్లో స్వచిత్తం చేయడం. దాన్ని వ్యక్తపరచడం.

E.I అనే పదం చాలా మందికి తెలియకపోయినప్పటికీ, ఆచరణాత్మకంగా అది ఏమిటో తెలుసు.'

'ఓ అవునా...

కాస్త అర్థమయ్యేలా చెప్పండి.'

ఏమీ లేదు శాంతి... సింపుల్

మన చుట్టూ ఉన్నవారు ఏమనుకుంటున్నారో పట్టించుకోకుండా, తప్పు – ఒప్పు అనే నైతిక దిక్సూచి లేకుండా మన మనసుకు నచ్చింది చేయడం. దాన్నే ఓ జీవిత ఫిలాసఫీగా ఇతరులకి చెప్పడం. ఈ రోజుల్లో సినిమా వాళ్ళు (ఉదా: డైరెక్టర్ రాంగోపాల్ వర్మ) కొంతమంది బాబాలు ఇదే చేస్తున్నారు.

ప్రొ. రాబర్ట్ బెల్లా ప్రకారం, E.I అనేది అన్నిటికీ నేను, నా ప్రయోజనాలే ముఖ్యమనే వ్యక్తి వాదం (Individualism) యొక్క ఆధునిక భావన.

వెస్టర్న్ దేశాలలో పాచుర్యం పొందిన ఈ భావజాలం ఓ మతంలా ఇప్పుడు వృద్ధి చెంది ఇప్పుడిప్పుడే మనదేశంలో బాగా విస్తరిస్తుంది. స్వీయ సంతృప్తి మరియు వ్యక్తీకరణ జీవితపు అత్యున్నత లక్ష్యంగా భావించే మనస్తత్వం వీరికి ఉంటుంది.

కొన్ని సార్లు E.I అనేది క్రైస్తవ ఆలోచనతో మిళితం చేయబడుతోంది. ఉదా: దేవుడు మంచివాడు. నన్ను సృష్టించాడు. నాకు కోరికలను, స్వేచ్ఛను ఇచ్చాడు. దేవుని నుండి నేను కలిగి ఉన్న కోరికలు మంచివి. వాటిని వ్యక్తీకరించే హక్కు నాకు ఉంది కాబట్టి నా మనసుకు నచ్చినట్టు ప్రవర్తించడం సరైందే.

'కాస్త కన్ఫ్యూషన్‌గా ఉన్నా, నాకెందుకో ఈ వాదన కరెక్ట్ కాదు' అనిపిస్తుందండీ.

'అవును శాంతి! యు ఆర్ కరెక్ట్. అది ముమ్మాటికి తప్పు. దేవుణ్ణి పక్కన పెట్టి ఇలా ఎవరి కోరికలకు వారు అధిక ప్రాధాన్యత ఇస్తూ రావడం వల్లే సమాజంలో స్వలింగ సంపర్క సంబంధాలు, ఫోనోగ్రఫీ, యల్‌జిబిటి (LGBT), లింగమార్పిడి లాంటి వ్యక్తి కేంద్రీకృత ఆచారాలు, అలవాట్లు ఎన్నో పెరిగిపోతున్నాయి.

సంగీతం, మ్యాగజైన్‌లు, మరియు ఇతర రూపాల్లో వ్యక్తీవాదం ఓ క్యాన్సర్‌లాగా పెరిగిపోయిందని, మానవ పరస్పర సంబంధాలను అది నాశనం చేస్తుందని, స్వేచ్ఛ యొక్క మనుగడకే ముప్పు కలిగిస్తుందని హాబిట్స్ ఆఫ్ హార్ట్ అనే పుస్తకంలో ప్రముఖ సామజికవేత్తలు వెళ్లబుచ్చారు.'

'ఇంకా ఇల్లు చేరుకోవడానికి టైం పడుతుందండీ. నాకు తెలియని చాలా విషయాలు చెపుతున్నారు. కంటిన్యూ చేయండి. మరీ ఇలాంటి వాదం పట్ల క్రైస్తవులుగా ఎలా ప్రతి స్పందించాలి?' అని అడిగింది శాంతి.

ఒకే! ఎలాగో చెబుతాను.

మొదటిగా, స్వచిత్తాన్ని ప్రకటించడమే E.I అంతిమ లక్ష్యంగా చూస్తాం. క్రైస్తవ్యం ప్రకారం మనిషి అత్యున్నత స్థితి ఏమిటంటే, మన పట్ల దేవుని ఉద్దేశాల కోసం మన స్వచిత్తాన్ని విడిచిపెట్టడం.

శిష్యులవ్వాలంటే తనను తాను తిరస్కరించుకోవాలి, తన సిలువను ఎత్తుకొని క్రీస్తును అనుసరించాలని బైబిల్ చెపుతోంది (మత్తయి 16:24). ఇది E.I కి చాలా దూరంగా ఉంది.

రెండవది, కోరిక గురించి మాట్లాడుకుందాం. E.I

హృదయ కోరికల నెరవేర్పు సమర్థిస్తుంది కానీ బైబిల్ మన కోరికలు చెడ్డవి కావచ్చని మనకు పదే పదే చెబుతుంది (యాకోబు 1:14-15, యిర్మీయా 17:9). మన హృదయంలో నుంచే దురాలోచనలు వస్తాయని, ఊహలు, తలంపుల విషయమై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తుంది.

బైబిల్ మానవ నైతికతకు దిక్సూచి లాంటిది. మానవత్వం గురించి మనం తెలుసుకోవలసిన స్పష్టత అంతా వాక్యంలో ఉంది. కొందరు చెప్పినట్లు, మనం తెలుసుకోవాలనుకునే ప్రతిదానిని బైబిల్ మనకు చెప్పదు కానీ మనం తెలుసుకోవలసిన ప్రతిదానిని అది చెబుతుంది. దేవుని వాక్యంలో మన గురించి, దేవుని గురించిన సత్యాన్ని మనం కనుగొంటాం.

'అవును కదండీ. ప్రతి ఒక్కరూ దేవుని స్వరూపంలో సృష్టించబడ్డారని లేఖనం బోధిస్తుంది (ఆది 1:26-27). మనిషిగా ఉండటమంటే దేవుని ప్రతిరూపంగా ఉండటమే కదా!

ఆదర్శవంతమైన దేవుని వైపు చూడాలి కానీ
మోసకరమైన హృదయం మాట వింటే ఎలా?

నేను, నా కోరికలు నెరవేర్పు అనే ఈ భావాజాలం ఉచ్చులో మనం పడకూడదు.'

'నిజమే! కానీ ఈ వాదపు విషపు గాలులు ఆల్రెడీ మన సంఘాల్లో వ్యాపించాయి. మనం కూడా సొంత హృదయాల పాపపు కోరికలతో లొంగిపోతున్నాం కదా.

మానవ జీవిత ఉద్దేశ్యం, పాపం, రక్షణ....లాంటి ప్రముఖ అంశాలపై అమెరికా చర్చి ప్రజలు పూర్తిగా భిన్నమైన ధోరణులను కలిగి ఉండడం, కొన్ని క్రైస్తవ పాటలలో దేవుని గూర్చిన సార్వత్రిక సత్యాల గురించి గొప్పగా చెప్పడానికి బదులుగా సొంత భావాలను భావోద్వేగాలకు వ్యక్తపరిచేవారు ఉన్నారు.

క్రైస్తవులు తమ భావవ్యక్తీకరణలో విఫలమైనప్పుడు, వారు వ్యక్తిగత ప్రయోజనలకోసం సంఘం, సహవాసం, సంఘ సభ్యత్వాన్ని ఉపయోగించుకోవాలని కోరుకునే ప్రమాదం ఉంది. అంతేకాదు, కీర్తి, గౌరవం, పదవులు, పబ్లిసిటీ కోసం ఆరోగ్యకరమైన సంఘ వాతావరణం కలుషితం చేయవచ్చు.

ఇలా సంఘాలు మాత్రమే కాదు శాంతి.

ఈ స్వీయ భావనలు మనల్ని దేవుని వాక్యాన్ని అర్థం చేసుకొని అన్వయించుకోవడంలో అడ్డుబండలా మారగలవు.

అందుకే మన జీవితాలపై దేవుని రాజ్యాధికారాన్ని గుర్తించడం మరియు E.I లాంటి భావవ్యక్తీకరణను తిరస్కరించడం ప్రాముఖ్యం. మన చుట్టూ ఉన్న ప్రపంచం బైబిల్ విరుద్ధమైన భావజాలాన్ని అలవర్చుకోమని బ్రతిమాలినా, బలవంతం చేసిన దేవుని మాట వినడమే శ్రేయస్కరం.'

'చాలా విపులంగా వివరించారు.

చాలా థాంక్స్ అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచింది.'

మొత్తానికి మనం మన భావవ్యక్తీకరణ (కోరికలు, మాటలు, ప్రసంగాలు, పాటలు, వాట్సప్ స్టేటస్, జీవన విధానం) పట్ల జరభద్రంగా ఉండాలి. వాక్యపు వెలుగులో వాటిని సరిచూసుకోవాలి అంటారు.'

ఓకే! అండీ బాయ్

క్రైస్తవ కుటుంబంగా మనం అలానే చేద్దాం' అంటూ ప్రార్థనా మనసుతో క్యాబ్ దిగి ఇంటికి వెళ్ళింది శాంతి.

**డా. ఎరన్న బొగ్గుల,** భారత్ బయోటెక్‌లో పనిచేస్తున్నారు, కూకట్‌పల్లి

\+ + + + + + + + +

## జనవరి '22 పజిల్ - తీతుకు (1- 3 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. సత్కార్యముల విషయమై
4. విశ్వాస, ప్రేమ సహనములయందు
7. దుర్వ్యాపార విషయము
10. జీనాను
12. అర్హేమానైన
14. యుక్త కాలములయందు
16. మనుష్యులందరియెడల
17. అవిధేయులు
18. నోళ్ళు మూయింపవలెను

**నిలువు**

1.సమస్తమైన దుర్నీతి
2.విశ్వాసము
3. మోసము లేనిదిగాను
5. దుర్లాభము
6. అవివేక తర్కములును
9. ముక్కోపియు
11. అతిథి ప్రియుడు
13. అపవిత్రులకును
15. దుర్బోధను

**విజేతలు**

1. కె. భద్రయ్య, మంచిర్యాల 2. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి

కథానిక



# ఏదీ సాక్ష్యం?

**– చేగూడి శ్యామల కృపారావ్**

'**అ**నురాగ్' ఒక ఇంజనీరింగ్ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్నాడు. పెద్దక్లవర్, టాపర్ కానప్పటికీ, కష్టపడి చదువుతాడు. లెక్చరర్స్ చెప్పిన మాట వినడం, క్లాసులో కూడా జాగ్రత్తగా వింటూ వాళ్ళు ఇచ్చే ఎసైన్‌మెంట్స్‌ను ఇన్‌టైంలో సబ్‌మిట్ చేస్తూ ఉంటాడు. ప్రతి క్లాస్ అటెండవుతాడు. అతడి అటెండెన్స్ కూడా రెగ్యులర్‌గా ఉంటుంది. అమ్మాయిల వైపు కన్నెత్తి చూడడు. అవసరమైనపుడు వారితో ఎంతో మర్యాదగా, సభ్యతగా మాట్లాడతాడు. అల్లరి మూకతో స్నేహం చేయకుండా వారికి దూరంగా ఉంటాడు. మనిషి కూడా అందంగా, ఆకర్షణీయంగా నవ్వుతూ, ఫార్మల్ డ్రస్‌తో, షూతో చాలా హుందాగా, చూసే వారికి మంచి అభిప్రాయం కలిగేలా ఉంటాడు. హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ సార్ దగ్గర నుండి వాచ్‌మన్ అంకుల్ వరకు అందరినీ గౌరవంగా పిలుస్తూ, విష్ చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ఉంటాడు. అరె! ఇంజనీరింగ్ స్టూడెంట్ డ్రస్ ఇలా ఉండాలిరా! అనురాగ్‌ను చూడు వాడెంతగా మేము పెట్టిన రూల్స్‌ను ఫాలో అవుతున్నాడో, ట్రెండీగా కాదు డిగ్నిఫైడ్‌గా ఉండాలి డ్రస్ అంటూ లెక్చరర్స్ మిగతా స్టూడెంట్స్‌ను తిట్టినా వారు అనురాగ్ పై ఎలాంటి కోపం, ద్వేషం ప్రదర్శించరు. ఎందుకంటే, అతను అందరికీ సహాయ కరంగా ఉంటూ వారికి అర్థం కాని విషయాలు ఎక్స్‌ప్లెయిన్ చేస్తాడు. లెక్చరర్స్‌కు కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సహాయం చేస్తాడు. టెక్నికల్ ఇష్యూస్ ఏవైనా ఉంటే అందరూ తననే పిలుస్తారు. ఇలా లెక్చరర్స్‌కే కాక క్లాస్‌మేట్స్ అందరికీ అనురాగ్ అంటే చాలా

అభిమానం. కాలేజీలో తన ఇమేజ్ ఈ విధంగా వెలుగుతూ ఉండడం వలన క్యాంపస్‌లో తన సాక్ష్యం బాగానే ఉందని అనురాగ్ అభిప్రాయం.

ప్రతిరోజు ఉదయాన్నే క్వయిట్ టైం, ప్రార్థన చేసుకోవడం చేస్తున్నా చాలా సార్లు యాంత్రికంగానే జరుతున్నాయి ఇవన్నీ. తానున్న కాలనీలో బాయ్స్ బైబిల్ స్టడీస్ స్టార్ట్ చేశాడు కాని అది మొక్కుబడిగానే సాగుతుంది. కాలేజీలో ఎక్కడన్నా దేవుని ప్రస్తావన తెద్దామంటే చదివిన వాక్యాలు ఎక్కడా గుర్తుకు రావడంలేదు. తను సాహసం చేయలేకపోతున్నాడు. తన ఇమేజ్ దెబ్బ తింటుందేమోననే భయం. సువార్తను షేర్ చేయకపోయినా, దేవుని కొరకు మంచి సాక్ష్యం తన క్యాంపస్‌లో తనకుందనే అభిప్రాయంతో సరిపెట్టుకుంటున్నాడు. కానీ ఎక్కడో వెలితిగా ఏదో కొరతగా అనిపిస్తూ ఉంది.

ఈ మధ్య ఎందుకో అనురాగ్‌కు తనమీద తనకున్న అభిప్రాయంలో మార్పు వచ్చింది. క్యాంపస్‌లో తనకున్న సాక్ష్యం మామూలుగా ఏ స్టూడెంటయినా తెచ్చుకోగలడు. ఒక ఇయు స్టూడెంట్‌గా, విశ్వాసిగా నా ప్రత్యేకత ఏంటి? యేసుక్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించిన స్టూడెంట్‌గా క్యాంపస్‌ను ఎలా ప్రభావితం చేయాలి? అన్న ఆలోచనలు మనసును వదలడం లేదు. విజయ్ సార్‌తో మాట్లాడాలి అనుకున్నాడు. విజయ్ సారంటే ఎవరో కాదు. అనురాగ్ కాలేజీలోనే పనిచేస్తున్న ఒక ఇజియఫ్ గ్రాడ్యుయేట్. కాలేజీలో ఉన్నప్పుడు ఇద్దరూ బైబిల్ స్టడీస్ గురించి మాట్లాడుకోరు గానీ, ఇంటికెళ్ళాక చాలా విషయాలు మాట్లాడుకొంటారు. పేరుకు సారే గాని ఒక మంచి ఆత్మీయ అన్నయ్యగా అనురాగ్‌తో మాట్లాడుతాడు. ప్రస్తుత పాండమిక్ పరిస్థితిని బట్టి జూమ్‌లో ఎంతో అర్థవంతమైన బైబిల్ స్టడీస్ జరుగుతున్నాయి వీరిద్దరి ప్రమేయంతో. ఈ విధంగా ఆలోచిస్తున్న అనురాగ్‌కు సెల్ రింగ్ అయిన శబ్దంతో ఆలోచనలకు అంతరాయం కలిగింది. తీరా చూస్తే విజయ్ సారే! అడగనే అడిగేశాడు తనకున్న ఆలోచనలు, అనుమానాలన్నిటిని అనురాగ్.

చూడు అనురాగ్! నీవు అడిగిన ప్రశ్నలు, నీ ఆలోచనలు నాకెంతో సంతోషాన్ని ఇస్తున్నాయి. ఒక మంచి ఇయు స్టూడెంట్‌కు ఉండాల్సిన ఆలోచనలే నీవు కలిగియున్నావు. సాక్ష్యం గురించి నీవు తెలుసుకోవలసిన అవసరత ఎంతో ఉంది.

'సాక్షి' అంటే ఒక సంఘటనను చూసిన వ్యక్తి/తన మత విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించేవాడు అని అర్థం. క్రైస్తవ సాక్షులు అంటే యేసుక్రీస్తు విమోచన కార్యానికి, మాట, క్రియ, జీవితం ద్వారా అవసరమైతే మరణానికి కూడా కట్టుబడి ప్రకటించేవారు. ఈ క్రైస్తవ సాక్ష్యం అందరు విశ్వాసులకూ ఉండవలసిన విధి. ఒక విశ్వాసి (ఒక సంఘకాపరి కావచ్చు, సువార్తికుడు, మిషనరీ కావచ్చు. రచయిత లేక ఉపదేశకుడు, బోధకుడు ఎవరైనా కావచ్చు లేక ఒక ఇ.యు స్టూడెంట్ కావచ్చు) ఇతరులను క్రీస్తు దగ్గరికి తీసుకు రావడానికి నిజంగా ప్రయత్నించి పాటు పడకపోతే వారు దేవుని కొరకు తమ పనిని నెరవేర్చినట్లు భావించలేం. కేవలం మనష్యులను సంతోషపెట్టే వారమైతే దేవుని సంతోషపరచలేం. క్రైస్తవ సాక్ష్యం అనేది లోకం నుండి ప్రత్యేకతను కోరుకొంటుంది. నీతికరమైన జీవితానికి పురికొల్పు పరిశుద్ధాత్మని మీద పూర్తి నమ్మకాన్ని కనపరుస్తుంది. దేవుని శక్తి గల కార్యాలు దీని ద్వారా జరుగుతాయి. పరిశుద్ధాత్ముడు యేసు క్రీస్తుతో సాన్నిహిత్యాన్ని మరింత వాస్తవంగా చేస్తాడు. ఇలాంటి లోతైన సాన్నిహిత్యాన్ని కలిగిన ప్రతి సాక్షి ఆయనను ప్రేమించి, ఘనపరచి, సంతోషపరచాలనే ఎడతెగని తృష్ణ కలిగియుంటారు.

ఇలాంటి వారు క్రీస్తును గూర్చిన సాక్ష్యం ఇవ్వడానికి మాత్రమే గాక నశించిన వారిపై పాపం, నీతి, తీర్పులను ఒప్పింపచేసి వారిని ప్రభువు వైపు త్రిప్పడానికి తగిన శక్తిని పరిశుద్ధాత్మ దేవుని ద్వారా పొందుతారు. ప్రతి విశ్వాసి రక్షణ సాక్ష్యంలోనూ, అనుభవ సాక్ష్యంలోను, సేవా సాక్ష్యంలోనూ వర్ధిల్లుతూ ఉండాలి. ఇలాంటి గొప్ప సాక్ష్యం పొందిన వారు కేవలం క్యాంపస్‌లను ప్రభావితం చేయడమే కాదు భూదిగంతాలలో క్రీస్తు కాంతిని వెదజల్లుతూ అయనకు సాక్షులై ఉండడమే మంచి సాక్ష్యం కలిగి ఉండడం అని విజయ్ సార్ మాట్లాడుతూంటే ఏ ఒక్కటి మిస్సవకుండా వింటూ అపొ.కా 1:8లో ఉన్న భూదిగంతాల వరకు నాకు సాక్షులై ఉందురు అన్న వాక్యాన్ని గుర్తుచేసుకొన్నాడు. మంచి కార్యాలు చేస్తున్నందుకు దేవుడు నన్ను రక్షించుకోలేదు. మంచి కార్యాలు చేయడానికే నన్ను వెదకి రక్షించుకున్నాడని అనుకున్నాడు. ఒకే! అనురాగ్, బాగా ప్రార్థన చేసుకో. దేవుని కొరకు మంచి సాక్ష్యం కలిగి జీవించడానికి పాటుపడు. నీకోసం నేను ప్రార్థిస్తా అన్న సార్ మాటలు లీలగా విన్పిస్తున్నాయి. కాల్ కట్ అయింది.

చేగూడి శ్యామలా కృపారావ్, టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి. జోన్

# ప్రార్థనాంశాలు

## ఫిబ్రవరి 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

**స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు**

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు

రంగారెడ్డి - సహో. జి. జోషి

స్టాఫ్:

హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ

హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి

రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్

స్టాఫ్ కో-ఆర్డినేటర్: వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**రామంతపూర్:** దేవుని కాపుదల, కృప, రెగ్యులర్ కాంట్రిబ్యూషన్, జరిగిన రెండు క్రిస్మస్ ప్రోగ్రామ్స్, క్రమంగా జరుగుచున్న బిబియస్, ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి.

బాలికల ఇబియస్‌కు కాంటాక్ట్స్ లభించునట్లు, యంపిసిలు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ఫాలోఅప్స్, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు, వారి పిల్లల కాపుదల, బ్రదర్ ఫ్రాన్సిస్ ఉన్నత చదువులు, సిస్టర్ లిడియా కెరీర్, బ్రదర్స్ చైతన్య, జైకుమార్‌ల ఆరోగ్యం, బ్రదర్ చైతన్య కుటుంబానికి సంతానం, జాషువా రక్షణ, జేడెన్ యస్‌యస్‌సి పరీక్ష, ఫలభరితమైన యంపిసిలు, సెమిస్టర్ పరీక్షలు కొరకు ప్రార్థించండి.

**ఐడిపియల్ జోన్:** చక్కగా జరిగిన ఏడు క్రిస్మస్ ప్రోగ్రామ్స్, 1000 మంది కంటే ఎక్కువ విద్యార్థులు సువార్తను స్వీకరించిన దానిని బట్టి సుత్తించండి.

విద్యార్థుల ఫాలోఅప్, నూతన బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** చక్కగా జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బ్రదర్ పద్మారావు కుటుంబానికి దేవుడనుగ్రహించిన కుమారుడు, వృద్ధి చెందిన బాలికల పరిచర్యను బట్టి సుత్తించండి.

స్టూడెంట్స్ ఎవైలబిలిటీ, రెగ్యులర్ ఫాలోఅప్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, క్రమంగా బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్:** గ్రాడ్యుయేట్స్ కుటుంబాలకు దేవుని దయ, కాపుదలను బట్టి స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, క్రిస్మస్ ఫాలోఅప్, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ తిరిగి ప్రారంభం, ఫలభరితమైన యంపిసిలు, మెంటరింగ్, అందరికి దేవుని కాపుదల, గ్రాడ్యుయేట్స్ చురుకుగా పాల్గొనునట్లు, సిస్టర్స్ మమత, సరితలకు మంచి ఆరోగ్యం, సుఖమైన కాన్పు కొరకు ప్రార్థించండి.

**సైదాబాద్:** ఈస్ట్ డివిజన్ డిటి క్యాంపులో దేవుని కాపుదల, ఆత్మ కార్యం, డెలిగేట్స్ ఆయనను వెంబడించుటకు తీసుకొనిన తీర్మానం, అన్ని భౌతిక అవసరాలను తీర్చిన దేవుని బట్టి స్తుతించండి.

క్యాంపుకు హాజరైన వారు క్రీస్తును వెంబడిస్తూ క్యాంపస్‌లలో, హాస్టల్స్‌లో సాక్ష్యాన్ని లేవనెత్తునట్లు, క్యాంపుకు వెళ్ళిన వారి ఆరోగ్యం మంచిగా ఉండునట్లు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** నూతనంగా ప్రారంభించబడిన బాయ్స్ ఇబియస్, డిటి క్యాంపును బట్టి స్తుతించండి.

నూతనంగా బిబియస్ ప్రారంభించుటకు, గర్ల్స్ పరిచర్య, గ్రాడ్యుయేట్స్ అవసరం కొరకు ప్రార్థించండి.

**నాచారం:** ట్రాక్స్ పంచడానికి దేవుని సహాయం, జరిగిన బాయ్స్, గర్ల్స్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు హాజరైన వారి నిమిత్తం, గర్ల్స్ పరిచర్య ప్రారంభం, లేడి గ్రాడ్యుయేట్స్ అవసరత, అందరూ దేవుని చిత్తంలో ఎదుగునట్లు, కళాశాలలు, హాస్టల్స్‌లో ప్రవేశం లభించునట్లు ప్రార్థించండి.

**ఉప్పల్:** డిటి క్యాంపుకు హాజరైన నలుగురు విద్యార్థులు, జరిగిన మూడు గాస్పల్ ఈవెనింగ్ ప్రోగ్రామ్స్, రెండు ఫాలోఅప్స్‌ను బట్టి స్తుతించండి.

జరగనున్న ఫాలోఅప్ ప్రోగ్రామ్స్, ఇబియస్, ఇయు, ఇజియఫ్ సభ్యులందరికి మంచి ఆరోగ్యం, బ్రదర్ నాగు ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటీ జోన్:** డాక్టర్ శ్రీవాణి అక్క నాగర్ కర్నూల్‌లోని ప్రభుత్వ కళశాలకు ప్రొఫెసర్‌గా బదిలీ, బ్రదర్ రాజా రవీంద్రకు జర్నం

తగ్గుదలను బట్టి స్తుతించండి.

అందరికి కోవిద్ నుండి దేవుని కాపుదల, బ్రదర్ ప్రభాకర్‌కు కోవిడ్ నుండి స్వస్థత మరియు అతని కుటుంబ సభ్యుల నిమిత్తం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ అఖిల్, శాంత రాజ్, శ్రీకాంత్, సిస్టర్ ఆనందినిల వివాహం, నార్సింగ్, కాళిమందిర్, మొయినబాద్‌లలో క్రిస్మస్ ఫాలోఅప్స్, ఇజియఫ్ కుటుంబాలు, సెమిస్టర్ పరీక్షలు, బ్రదర్ సుబ్బారావు తండ్రి గారికి స్వస్థత (బ్రెయిన్ స్ట్రోక్, కుడి కాలు, కుడి చెయ్యికి పెరాలసిస్), బ్రదర్ సుబ్బారావు ఉద్యోగం కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** బ్రదర్స్ నరేష్, రాజు డిగ్రీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన దానిని బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, ఆరోగ్యం, బైబిల్ స్టడీస్‌కు అందరూ క్రమంగా హాజరగునట్లు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** దేవుని కాపుదల, ఆరోగ్యం, పరిచర్య, స్టాఫ్ బ్రదర్ అప్పారావు కుటుంబ ఆరోగ్యం, బ్రదర్ భీముడు నూతన గృహ ప్రవేశంను బట్టి స్తుతించండి.

**కూకట్‌పల్లి:** 1800 మందికి క్రిస్మస్ సందేశాన్ని అందించగా 484 మంది సానుకూలంగా స్పందించినందుకు, జిడిసి బాయ్స్, గర్ల్స్‌కు క్రిస్మస్ ఫాలోఅప్ నిర్వహించినందుకు, ఇద్దరు కోవిడ్ నుండి కోలుకున్నందుకు స్తుతించండి.

జేఎన్‌టీయూ బాయ్స్, గర్ల్స్‌కు, వియన్ఆర్ బాయ్స్‌కు క్రమంగా, ఫలభరితంగా ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ జరుగునట్లు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల బాయ్స్‌కు ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ ప్రారంభించుటకు, కోవిడ్ బారినపడిన వారు తర్వగా కోలుకొనునట్లు, మిగిలిన వారికి దేవుని కాపుదల కొరకు ప్రార్థించండి.

**యల్‌బినగర్:** జరిగిన డిటి క్యాంపును బట్టి స్తుతించండి.

డిటి క్యాంపుకు హాజరైన వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** ఫ్యామిలీ మంత్ టాపిక్స్‌ను ఇజియఫ్‌లో చర్చించగలిగినందుకు, క్రిస్మస్ ప్రోగామ్స్, డిటి క్యాంపులలో దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

విద్యార్థులకు ఫాలోఅప్ జరుగునట్లు, రెగ్యులర్ యంపిసిలు, విద్యార్థుల పరీక్షలు, క్యాంపుకు హాజరైన విద్యార్థుల కాపుదల మరియు ఆత్మీయంగా ఎదుగునట్లు, గ్రాడ్యుయేట్స్‌కు, ప్రత్యేకంగా పిల్లలకు దేవుని కాపుదల, సిస్టర్ దీప రాణికి సుఖ ప్రసవం మరియు వారి పెద్ద కుమార్తె లియోనా కేర్ కొరకు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** జరిగిన డిటి క్యాంపును బట్టి సుత్తించండి.

బ్రదర్ విజయ్ కుమార్ ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ పాల్‌కు ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబ మరియు ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ బాలాజి కుటుంబ ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ శ్రీను వివాహం, సిస్టర్ చిన్నారి ఉద్యోగం, వారి కుమార్తె ఆరోగ్యం, బ్రదర్ జానకి రామ్ ఆత్మీయ ఎదుగుదల, కుటుంబ సభ్యుల రక్షణ, బ్రదర్ గాబ్రియేల్ ఆత్మీయ ఎదుగుదల, కుటుంబ ఆరోగ్యం, సిస్టర్ రత్న కుమారి ఉద్యోగం, కుటుంబ ఆరోగ్యం, వారి పిల్లల చదువు, బ్రదర్ ప్రభాకర్ ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**శంకర్‌పల్లి:** చక్కగా జరిగిన ఇయు, ఇజియఫ్ క్రిస్మస్‌లు, సువార్త విన్న 400 మంది, రక్షణ పొందిన ఇద్దరు, అనేకమంది స్పందించిన వారిని నిమిత్తం, సిస్టర్ భవాని, బ్రదర్ ఉదయ్‌లకు వచ్చిన ఉద్యోగం, సిస్టర్ సునీతకు సుఖమైన కాన్పు నిమిత్తం స్తుతించండి.

గర్ల్స్ ఎవైలబిలిటీ మరియు బైబిల్ స్టడీ ప్రారంభం, సెమి క్రిస్మస్‌లో రక్షించబడిన విద్యార్థులు క్రమంగా బైబిల్ స్టడీస్‌కు హాజరగునట్లు ప్రార్థించండి.

**గచ్చిబౌలి:** నూతన సం౹౹లోకి ప్రవేశపెట్టిన దానిని బట్టి స్తుతించండి.

కోవిడ్ నుండి కాపుదల, బైబిల్ స్టడీస్ ప్రారంభం కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** జరిగిన ఐదు క్రిస్మస్ ప్రోగ్రామ్స్, న్యూ ఇయర్ ఫెలోషిఫ్ కంబైన్డ్ గ్యాదరింగ్‌ను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు హాజరైన వారికి ఫాలోఅప్, సిస్టర్ అంజమ్మ (ప్రెగ్నెంట్) ఆరోగ్యం, సిస్టర్ దివ్య తేజకు సుఖమైన కాన్పు కొరకు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** నూతన విద్యార్థులకు చక్కగా జరిగిన ఫాలోఅప్, బ్రదర్ అభిషేక్ మరియు సిస్టర్ జెమిమాలకు దేవుడనుగ్రహించిన కుమార్తె, నూతనంగా విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ చేర్చబడిన దానిని బట్టి స్తుతించండి.

బ్రదర్ శ్రీకాంత్ సోదరుడు బ్రదర్ వంశీ కృష్ణ చెడు అలవాట్లు నుండి విడుదల, వెన్ను నొప్పితో బాధపడుతున్న సిస్టర్ అనూష సహోద్యోగి కొరకు, సిస్టర్ షారోన్ వివాహం మరియు కుటుంబ రక్షణ, క్రిస్‌కు టైఫాయిడ్ నుండి స్వస్థత, తల్లిదండ్రుల రక్షణ, బ్రదర్ కాశీ కుటుంబ ఆరోగ్యం, రక్షణ పొందునట్లు, రెగ్యులర్ యంపిసిలు, గ్రాడ్యుయేట్స్ క్రమంగా ఇజియఫ్‌కు హాజరగునట్లు, నూతన ఇబియస్ ప్రారంభం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్ స్వప్న, బ్రదర్స్ శ్రీకాంత్, నాగయ్య, దేవయ్య, ధనాకర్‌ల వివాహాలు మరియు ఉద్యోగం కొరకు, సిస్టర్ త్రివేణి తల్లి (నాగరత్న), సోదరుడు (శ్రీధర్), సోదరి (హిమజ), బావ (శ్రీనాథ్), వారి కుమారుడు (దీపక్ రామ్), కుమార్తె (శాన్వి శ్రీ), రక్షణ కోసం ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

**రీజినల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు**
**డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:**
**ఖమ్మం – సహో.సుధాకర్**
**వరంగల్ – సహో.టి.నాగరాజ్**
**స్టాఫ్:**
**వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు**

**కొత్తగూడెం:** స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్‌కు సెమి క్రిస్మస్ మంచిగా జరిగినందుకు, సిస్టర్ స్లాగిని సుఖ ప్రసవమును బట్టి స్తుతించండి.

బాయ్స్, గర్ల్స్ ఇబియస్ తిరిగి ప్రారంభించునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**కల్లూరు:** సెమి క్రిస్మస్ బాగా జరిగినందుకు స్తుతించండి.

స్టూడెంట్స్ ఫాలోఅప్, నూతన గ్రాడ్యుయేట్ కుటుంబం

చేర్చబడునట్లు, బ్రదర్స్ సురేష్, సుధాకర్ కుటుంబాలు, విద్యార్థుల కొరకు, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మధిర:** జరిగిన సెమి క్రిస్మస్‌ను బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్ కుటుంబం మధిరకు వచ్చునట్లు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)**
**కరీంనగర్ – సహో.డి.రాము**
**స్టాఫ్:**
**కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి**
**స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్**

**కరీంనగర్:** రెగ్యులర్‌గా జరుగుతున్న బిబియస్, ఇజియఫ్, ఉదయకాల ప్రార్థనలు, చక్కగా జరిగిన డిటి క్యాంపును బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ఫాలోఅప్స్, స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ అందరికి దేవుని కాపుదల నిమిత్తం ప్రార్థించండి.

**కాటారం:** జరిగిన డిటి క్యాంపు, సిస్టర్ ప్రసన్నకు వచ్చిన పీజీ సీటును బట్టి స్తుతించండి.

సిస్టర్ సహానా ఆరోగ్యం, గ్రాడ్యుయేట్ కుటుంబాలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ అందరికి దేవుని కాపుదల కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** క్రమంగా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలు, బ్రదర్ రాజేందర్ రాజన్న సిరిసిల్లకు బదిలి అయిన దానిని బట్టి స్తుతించండి.

బ్రదర్ రాజేందర్ నూతన స్థలంలో ఉద్యోగం, సిస్టర్ రూతుకు అంతర్ జిల్లా బదిలి, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, మెట్‌పల్లికి భారం కలిగిన గ్రాడ్యుయేట్స్ వచ్చునట్లు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం**
**మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి**
**స్టాఫ్:**
**కోదాడ – సహో.సి.హెచ్. ప్రభాకర్**
**మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి**

**వనపర్తి:** ఒమిక్రాన్ నుండి స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్‌కు దేవుని కాపుదల, ప్లాన్ చేసిన ప్రోగ్రామ్స్ చక్కగా జరిగిన దానిని బట్టి స్తుతించండి.

ఇంటర్మీడియట్, పోటీ, యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్, మట్టంపల్లిలో జరిగిన సెమి క్రిస్మస్, హుజూర్‌నగర్‌లో జరిగిన డిటి క్యాంపుకు 47మంది హాజరు, క్రమంగా జరుగుతున్న ఇబియస్, బిబియస్, ఇజియఫ్, ప్రేయర్ వాక్స్, యంపిసిలు, కంబైన్డ్ గ్యాదరింగ్స్‌ను బట్టి స్తుతించండి.

డిటి క్యాంపుకు హాజరైన విద్యార్థులందరూ దేవుని శిష్యులుగా ఎదుగునట్లు, క్యాంపులో నేర్చుకొన్న విషయాల ప్రకారం నడుచుకొనునట్లు, బిటెక్ విద్యార్థుల పరీక్షలు, స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్‌కు మంచి ఆరోగ్యం, జనవరి, ఫిబ్రవరి నెలలో జరిగే ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** జరిగిన డిటి క్యాంపు, విద్యార్థుల ఆరోగ్యమును బట్టి స్తుతించండి.

డిటి క్యాంపునకు హాజరైన విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, సెమిస్టర్ పరీక్షలు, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** విద్యార్థులకు, గ్రాడ్యుయేట్స్‌కు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

సెమి క్రిస్మస్ ఫాలోఅప్, ఫలభరితమైన ఇబియస్, బిబియస్, యంపిసిలు, స్టడీస్, అత్మీయ ఎదుగుదల, పాలిటెక్నిక్ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు, ఔట్‌గాన్ స్టూడెంట్స్ భవిష్యత్తు, అత్మీయ ఎదుగుదల, చేరువనున్న ఇయులకు అటాచ్ అవునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, వివాహాలు, గ్రాడ్యుయేట్స్ ఉద్యోగమును, పరిచర్యను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, గ్రాడ్యుయేట్స్ కుటుంబాల ఆర్థిక అవసరాలు, పిల్లల చదువులు, సిస్టర్స్ కృప, గ్రేస్‌ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్**
**మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్**
**స్టాఫ్:**
**సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష**
**కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి**

**కామారెడ్డి:** గతేడాది పరిచర్య, ఇసిలో దేవుని అంగీకరించిన 12మంది, బ్రదర్ దత్తాత్రేయకు బి.ఎడ్‌లో సీటు వచ్చిన దానిని బట్టి స్తుతించండి.

విశ్వాస విద్యార్థులు బలపరచబడునట్లు, రెగ్యులర్ బైబిల్ స్టడీస్, ఇసిలో రక్షింపబడిన వారు విశ్వాసంలో స్థిరపరచబడునట్లు, పరిచర్య, స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**నర్సాపూర్:** దేవుని కాపుదల, నడిపింపు, డిటికి హాజరైన ఐదుమందిని బట్టి స్తుతించండి.

క్యాంపుకు హాజరైన 5 మంది విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, మూడు గ్రాడ్యుయేట్ కుటుంబాల ఆత్మీయ ఎదుగుదల, ఉద్యోగాలు, బివిఆర్ఐటి విద్యార్థుల పరీక్షల కొరకు ప్రార్థించండి.

**పటాన్‌చెరువు:** 14 మంది బాయ్స్, 5 మంది గర్ల్స్ డిటి క్యాంపుకు హాజరైనందుకు, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

పటాన్‌చెరువు, బండ్లగూడ, ఇస్నాపూర్‌లలో ఫలభరితంగా జరుగుచున్న బిబియస్, ఒమిక్రాన్ నుండి విద్యార్థులకు దేవుని కాపుదల కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ప్రతిరోజు జరిగే సిస్టర్స్ ప్రార్థనలు, రెగ్యులర్

ఇబియస్, బిబియస్, ఇజియఫ్ జరుగుతున్నందుకు, కుటుంబాలకు మంచి ఆరోగ్యం, చక్కగా జరిగిన డిటి క్యాంపును బట్టి స్తుతించండి.


డిటి క్యాంపుకు హాజరైన వారు క్రీస్తు కొరకు నిలబడునట్లు, క్రమంగా ఇబియస్, బిబియస్, యంపిసిలు జరుగునట్లు, పయనీరింగ్ ప్లేసులను చేరుకొనునట్లు, సంగారెడ్డి నుండి బ్రదర్ సాంబిరెడ్డి కుటుంబం నల్గొండకు, బ్రదర్ సునిల్ కుటుంబం పెబ్బేర్‌కు మారునట్లు, వారి పిల్లల చదువులు, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** అందరికి దేవుని కాపుదల, నడిపింపు, జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, నిర్వహించిన మూడు ఫాలోఅప్స్, డిటికి హాజరైన విద్యార్థులు, జహీరాబాద్ పరిచర్య దేవుడు వృద్ధిపరస్తున్న దానిని బట్టి స్తుతించండి.

కరోనా మూడవ వేవ్ నుండి అందరికి కాపుదల, గ్రాడ్యుయేట్ కుటుంబాలు పరిచర్యను, ఉద్యోగమును బ్యాలెన్స్ చేసుకొనునట్లు, సిస్టర్ సునంద వివాహం, దీపిక రక్షణ, బ్రదర్ దిలీప్ ఆత్మీయ ఎదుగుదల, పైచదువులు, పరిచర్యను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, వారి సోదరుని గృహం, స్థలం రిజిస్ట్రేషన్, మద్రిలో నూతన బిబియస్ ప్రారంభించునట్లు, బ్రదర్ అనిల్‌కు నూతన ఉద్యోగం, సిస్టర్ చంద్రకళకు (మానసిక వ్యాధి) స్వస్థత, ఈ విద్యా సం॥లో ఇయు అఫిలియేషన్ కొరకు ప్రార్థించండి.

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## ఫిబ్రవరి ‘22 పజిల్
## 1 థెస్సలొనీకయులకు (1- 5 అధ్యాయాలు)




అడ్డం

1. ప్రభువును ఎదుర్కొనుటకు ఎక్కడికి మేఘముల మీద కొనిపోబడుతాం?

4. విశ్వాస ప్రేమలను ఏవిధంగా పేర్కొన్నారు?

5. ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను ఎక్కడి నుండి ప్రభువు దిగివచ్చును? (కుడి నుండి)

6. ప్రభువు పరలోకము నుండి దిగి వచ్చేటప్పుడు వీటితో వస్తాడు. అందులో మొదటిది (కుడి నుండి)

8. యెడతెగక చేయవలసింది.

10. వీటిని విడిచిపెట్టి జీవముగలవాడును, సత్యవంతుడగు దేవునికే దాసులయ్యారు.

12. ఇలా ఉంటే మేము బ్రతికి నట్టే అని పౌలు అంటున్నాడు. (కుడి నుండి)

14. ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము ఎవరికంటే ముందుగా ఆయన సన్నిధి చేరము.

16. మనుష్యులను సంతోషపెట్టు వారుగా కాక దీనిని పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారమై బోధించుచున్నారు.

17. ఈ సంఘస్థులు విశ్వాసులందరికి మాదిరైనారు. అందులో ఒకటి.

18. సమస్తమును పరీక్షించి ______________ . (కుడి నుండి)

నిలువు

1. ఏ విధంగా థెస్సలొనీకయులు గొప్ప ఉపద్రవమందు వాక్యమంగీకరించారు?

2. దీనికి దూరంగా ఉండుటయే దేవుని చిత్తం. (కింద నుండి)

3. ఈ సంఘస్థులకు చెందిన సంతోషకరమైన సమాచారంలో వీటి గురించి తిమోతి పౌలు యొద్దకు సమాచారం తెచ్చాడు (మొదటిది). (కింద నుండి)

4. పౌలు బోధ ఇటువంటిది కాదు.

7. శోధకుడు శోధించుట వలన తమ ప్రయాసం వ్యర్థమై పోవునేమో అని ఇది తెలుసుకోవాలని పౌలు తిమోతిని పంపాడు. (కింద నుండి)

9. ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని ఏమి చేయాలి?

11. మత్తులమై యుండక ఈ శిరస్త్రాణము ధరించుకోవాలి.

13. వీరిని చంపడం ద్వారా యూదులు తమ పాపములను ఎల్లప్పుడు సంపూర్తి చేయుచున్నారు.

15. థెస్సలొనీకయ సంఘస్థులు ఏ ప్రాంతానికి చెందిన సంఘములను పోలి నడుచుకొనినవారైనారు.

వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ, తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి





# అహరోను

**- జె. సైదులు**

అమ్రాము, యోకెబెదుల అద్భుత సంతానములో మధ్యవాడు అహరోను. ఇతని అక్క పేరు మిర్యాము, తమ్ముని పేరు మోషే. వీరు లేవి గోత్రికులు. అహరోను దేవునిచేత పిలువబడ్డాడు, మోషేకు నోరుగా వాడబడ్డాడు. దేవుని పక్షంగా నిలువబడ్డాడు.

అహరోను హీబ్రూ పదం. గ్రీకులో 'హెచ్' అక్షరం పలకబడక ఆరోన్ (Aaron) అని పలుక బడుతుంది. అహరోను పేరుకు "పర్వతారోహకుడు", "పర్వతం వంటి బలంగలవాడు", "ఎత్తైన పర్వతము", "ఉన్నతమైనది", ''అత్యున్నతమైనది'', ''మెరిసే వెలుగు'', ''జ్ఞాని'', "విద్వాంసుడు" అనే అర్థలున్నాయి. ఇతని భార్య పేరు ఏలిషెబా. ఇతనికి నలుగురు కుమారులు. 1. నాదాబు 2. అబీహు 3. ఎలియాజరు 4. ఈతామారు. బైబిల్‌లో అహరోను అను పేరు దాదాపు 324 సార్లు వ్రాయబడింది. అహరోను ధర్మశాస్త్రానికి కాపలాదారుడిగా పిలువబడి, మొట్టమొదటి ప్రధానయాజకత్వ బాధ్యతను నిర్వర్తించి, మోషేకు అధికార ప్రతినిధిగా వ్యవహరించి. ఇశ్రాయేలీయులు దక్షిణ యొర్దాను దాటు సమయాన హూరు కొండపై మరణించి మోషేరు ప్రాంతంలో పాతిపెట్టే వరకు తన 123 సం॥రాల జీవిత యాత్రలో మనం అనుసరించ దగిన, అనుసరించతగని జీవిత సత్యాలను కొన్నింటిని పరిశీలిద్దాం.

### 1. అహరోను పడిపోయిన జీవితం - పాప ప్రభావం

నిర్గమ 28వ అధ్యాయం అహరోను ఘనతకు నిలువుటద్దం. యాజకత్వం చేయడానికి, ప్రతిష్ఠితుడిగా ఉండడానికి ప్రత్యేక వస్త్రధారణ, బంగారు, నీల ధూమ్ర

రక్త వర్ణంగల నూలు, సన్ననార, చిత్రకారుని పనిగా చేయబడిన వస్త్రం, ఏఫోదు ఇచ్చి ఎంతో ఘనపరిచాడు దేవుడు. అయితే అహరోను

**ఎ) బాధ్యత లేకుండా ప్రవర్తించాడు**

నిర్గమ 32:1-6 వచనాలలో ప్రజల మాటకు లోబడి వారి ఆలోచన నెరవేర్చడానికి తన ఆలోచన/దర్శనం మరచి ప్రవర్తించాడు. మోషే ఎక్కడ ఉన్నాడో అహరోనుకు తెలుసు (నిర్గమ 24:14) జనులు, మోషే ఏమాయెనో అన్నప్పుడు, ఇష్టం వచ్చినట్లు ప్రజలు మాట్లాడుతున్నప్పుడు సత్యాన్ని మాట్లాడలేక పోయాడు, సత్యం ఏమిటంటే మోషే దేవుని వద్ద కొండ మీద ఉన్నాడు. మనం ఇక్కడ ఉన్నాం. ఎవరికి తోచినట్లు వారు మాట్లాడవద్దు అనాలి కానీ ప్రజల మాటలే విన్నాడు. దేవుడిచ్చిన బాధ్యతను నిర్లక్ష్యం చేశాడు. నాయకుడు సత్యాన్ని మాట్లాడకుంటే, బోధించకుంటే ప్రజలు అసత్యంలోకి జారిపోతారు. తెలిసిన సత్యాన్ని మాట్లాడక మౌనంగా ఉంటే ప్రజలను/విద్యార్థులకు నరకానికి పంపే నాయకులమవుతాం జాగ్రత్త!

**బి) తప్పును కప్పుకున్నాడు**

నిర్గమ 32:24 వచనంలో అహరోను మాట్లాడుతూ... నేను బంగారాన్ని తెమ్మన్నాను, ప్రజలు తెచ్చారు. దానిని అగ్నిలో వేశాను. అది దూడ అయ్యింది అంటున్నాడు. కాని 4వ వచనంలో స్పష్టంగా ఉంది. "అతడు వారి యొద్ద వాటిని తీసుకొని పోగరతో రూపం ఏర్పరచి దానిని పోతపోసిన దూడని చేసెను". కాని తన తప్పు ఒప్పుకోక మాయ మాటలు చెబుతున్నాడు (కీర్తన 32:1,5).

**సి) ప్రజలను వదిలేసాడు**

నిర్గమ 32:25 వచనంలో "వారిని విడిచి పెట్టెను" అని రాయబడింది. దాని పర్యవసానం విచ్చలవిడితనం, చెడిపోయినతనం (7వ), విరోధులకు ఎగతాళి కల్గించే జీవితం. ఫలితం 3000 మంది మరణానికి కారణ మయ్యాడు (నిర్గమ 32:28). దేవుడు మనకిచ్చిన సంపద విద్యార్థులు. వారిని వదిలేస్తే వారేమవుతారో ఆలోచిద్దాం!

**డి) బిడ్డల పెంపకంలో విఫలమయ్యాడు**

తల్లి, తండ్రి మాట సరిగా వింటే దేవుని మాట సరిగ్గా వినేవారేమో! (లేవీ 10:1.2). ఇంట్లో అవిధేయత వారిని అగ్నికి ఆహుతి చేసింది. వినే విధంగా ఇంట్లో బోధించాలి. ఏది సత్యం, ఏది అసత్యం తెలియ జేయాలి. అంతేకాని, పిల్లల్ని వారి ఇష్టాలకు వదిలేస్తే అగ్నిలో చూడాల్సి వస్తుందేమో. తల్లి దండ్రుల మాట వినకపోతే నాదాబు, అబీహులను జ్ఞప్తికి తెచ్చుకో!

## 2. పరిపూర్ణతకు పరాకాష్ట అహరోను

**ఎ) విశ్వాసంలో ధీరుడు - విధేయుడు**

నిర్గమ 4:27 వచనంలో అహరోనుతో "మోషేను ఎదుర్కొనుటకు అరణ్యంలోకి వెళ్ళు అన్నాడు దేవుడు" అతడు వెళ్ళాడని ఉంది. మారు మాట్లాడలేదు. సాకులు చెప్పలేదు. చాలా సంవత్సరాలయింది మోషేను చూసి. ఎలా ఉంటాడో తెలియదు. అతనే నా తమ్ముడు అని ఋజువేంటి అని చెప్పలేదు, ప్రశ్నించలేదు. 40 సంవత్సరాల క్రితం చూసాడు, ఇప్పుడు ఎలా ఉంటాడోనని సందేహపడలేదు. కానీ, దేవుడు మోషేను ఏర్పరచుకొని ఫరో వద్దకు పంపిస్తానంటే సాకులు చెప్పాడు. దేవుడు కోపపడి "అహరోను లేడా?" అని అంటాడు. అహరోను మాత్రం ఒక్క మాటకే లోబడ్డాడు. విశ్వాస పరిపూర్ణతకు సాదృశ్యం అహరోను (నిర్గమ 3 వ అధ్యాయం).

**బి) ప్రేమకు పెట్టింది పేరు**

అహరోను, మోషేను ఎంతో ప్రేమగా, అనురాగంగా, ఆప్యాయతగా ఎదుర్కొని ముద్దు పెట్టాడు. దేవుడు చెప్పింది చేసాడు. సంబంధాలను దృఢపర్చుకొన్నాడు (నిర్గమ 4:27) . మన జీవితంలో, ఇయు, ఇజియఫ్ల మధ్య, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ మధ్య సంబంధాలు, ప్రేమ కొలమానాలుగా ఉన్నాయా?

**సి) తగ్గింపుకు తలమానికం**

"మోషేతో... నీవు అహరోనుకు దేవుడవుగా ఉందువు" అని దేవుడంటాడు (నిర్గమ 4:16). అయినా, అహరోను ఎక్కడా గర్వపడలేదు. నాకంటే మూడు సంవత్సరాలు చిన్నవాడు, నత్తివాడు, నరహంతకుడు, వాడు నాకు దేవుడా? ప్రభువా! నేనే మాట్లాడతాను అనలేదు. "నా యేలినవాడా" (నిర్గమ 32:22), "నా ప్రభువా" అని సంబోధించాడు. తగ్గింపు హెచ్చింపుకు పునాది. అందుకే, నేటికి అహరోను యాజకత్వ పరిచర్య నిలిచి ఉంది. నిలిచి ఉండే పరిచర్య మనం చేయాలంటే తగ్గించుకోవాలి. అలాంటి తగ్గింపు మనకు ఉందా?

## 3. పరిచర్యలో పరిపక్వత అహరోను

మానవ సృష్టి భూమిమీద మొదలైయ్యాక, దేవుడు ధర్మశాస్త్రాన్ని అమల్లోకి తెచ్చాక మొట్టమొదటిగా యాజక ధర్మం జరిగించిన వ్యక్తి అహరోను. దేవుడే అహరోనును పిలిచాడు (హెబ్రీ 5:4).

**ఎ) దైవ చిత్తానికి లోబడిన సేవ**

అహరోను అప్పుడే సేవకు వచ్చాడు. యాజక ధర్మం జరిగిస్తున్నాడు. అతని కుమారులు నాదాబు, అబీహులు అన్య అగ్ని తెచ్చారు. దైవాగ్నికి ఆహుతి అయ్యారు (లేవి 10:1-3).

నేను సేవకు వస్తే నా కుమారులు చావాలా? ఏమి కర్మ? ఏమి సేవ? ఏమి దేవుడు? అనలేదు. అహరోను స్పందన కేవలం మౌనంగా ఉన్నాడు (లేవి 10:3).

మన పరిచర్యలో, కుటుంబంలో ఏదైనా అవాంఛిత సంఘటన జరిగితే మన స్పందన ఎలా ఉంది? మౌనంగా ఉందాం. దేవుని మహిమపరిచే సమయాన్ని మనకొరకు దాచాడు.

అందుకే

**మంటతో మొదలయ్యే సేవ మహిమతో ముగుస్తుంది**
**కన్నీళ్లతో మొదలయ్యే సేవ నాట్యంతో ముగుస్తుంది**
**మరణంతో మొదలయ్యే సేవ మహిమతో ముగుస్తుంది**

మరి మన పరిచర్య దేనితో ముగుస్తుంది (కీర్తన 39:9)

### బి) తప్పును దిద్దుకున్న సేవ

మోషే కూషు దేశపు స్త్రీని పెండ్లి చేసుకున్న సందర్భంలో మోషేకు విరోధంగా మిర్యాము, అహరోనులు మాట్లాడారు. అప్పుడు దేవుని కోపం వారి మీద రగులు కొనగా మిర్యాము కుష్ఠ రోగం గలదాయెను (సంఖ్య 12:1). మేము అవివేకులమని తప్పు ఒప్పుకొని, దిద్దుకొని తెగులు తప్పించుకొన్నాడు. మన తప్పులను సరిదిద్దుకుని పరిచర్య చేయాలి కానీ, నాదే రైట్ అనకూడదు.

### సి) మరణానికి, జీవానికి మధ్య నిలచిన వ్యక్తి

ఇశ్రాయేలీయులులలో తెగులు మొదలై అనేక మంది చనిపోయారు. అహరోను పరిగెత్తి చచ్చిన వారికి, బ్రతికిన వారికీ మధ్య నిలువబడగా తెగులు ఆగెను. మన పరిచర్య ఎలా ఉంది? నశించే విద్యార్థి, విద్యార్థినీ, రక్షింపబడిన విద్యార్థులకు మధ్య వారధిగా నిలిచి, భారంతో భావితరానికి సేవ చేస్తున్నామా?

### డి) ప్రతిష్ఠితమైన సేవ

అహరోను ప్రతిష్ఠితుడు అనగా పరిశుద్ధుడు అనే అర్థం కుడా వస్తుంది. తన 83వ యేట మోషేను వెంబడించుట ప్రారంభించి మరణించే వరకు (123 వ యేటా ) దేవుని ప్రతిష్ఠితునిగా, పరిశుద్ధంగా జీవించి, వెంబడించి ప్రభువు సన్నిధి చేరాడు. మరి మన సేవ/పరిచర్య ఎలా ఉంది?

మన ప్రసంగాల కంటే, మాటల కంటే, మన సామర్థ్యం కంటే వ్యక్తిగత పరిశుద్ధత ఎన్నదగినది. శుద్ధ ప్రవర్తన, పరిశుద్ధ సేవ అయనకిష్టం.

### ముగింపు

దేవుడు మనలను ప్రేమించి, నమ్మి ఇచ్చిన విద్యార్థుల పరిచర్య దర్శనాన్ని మరువక, నిలిచియుండి, స్థిరులమై, బాధ్యతలను విస్మరించక, తప్పులు దిద్దుకుని, తగ్గించుకుని, ప్రేమను పంచుకొని, బంధాలు దృఢపరచుకొని, దైవచిత్తానుసారమైన, ప్రతిష్ఠిత, పరిశుద్ధ సేవ నశించే విద్యార్థుల మధ్య చేద్దాం. ప్రభువు అట్టి కృపను మనకనుగ్రహించును గాక!

**జె. సైదులు,** రీజినల్ మెంబర్, క్రిస్టియన్ హోం డిపార్ట్‌మెంట్, హాలియా

••••••••••••••

## సాక్ష్యం



**నా** పేరు రోజా. మా ఊరు తుమ్మల పల్లి, చండూర్ మండలం. అమ్మ నాన్నకు మేము నలుగురం. అన్న, అక్క, నేను తమ్ముడు. కష్టపడితేనే అన్నం తినే స్థానంలో ఉన్నాం. కొన్ని పరిస్థితులలో అమ్మకు ఆహారం లేకున్నా మాకు పెట్టడం జరిగేది. నా చిన్నప్పటి నుండి మా నాన్న వాళ్లు దేవుని నమ్మారు. నేను కూడా చిన్నప్పుడు నుండి అమ్మానాన్న వాళ్లతో చర్చ్‌కి వెళ్ళేదాన్ని. నాకేమీ తెలిసేది కాదు. నాకు యుఇయస్ఐ 2011లో పరిచయమైంది. 2011లో ఈసికి హాజరయ్యాను. అప్పుడు దేవుని నా సొంత రక్షకునిగా అంగీకరించాను. ఈసి, డిటి, యల్‌టి వరకు అటెండ్ అయ్యాను కానీ నాకు ఏమీ అర్థం కాలేదు. అంటే, అందరూ క్యాంపులో సాక్షాలు చెబుతుంటే నాకు కూడా సాక్ష్యం చెప్తే బాగుండని ఆలోచన ఉండేది. పాటలు పాడుతుంటే నాకు పాడాలని అనిపించేది. అన్నీ అలా ఆలోచించేదాన్ని. కానీ, రక్షణ నిశ్చయత గురించి సందేహం ఉండేది. అప్పుడు మా అక్కను రక్షణ నిశ్చయత కలిగియుండటానికి ఏం చేయాలన్నప్పుడు వాక్యం ద్వారా దేవుడు మాట్లాడతాడని అన్నది. చెప్పిన దగ్గర నుండి కన్నీటితో బైబిల్ చదువుతున్నప్పుడు దేవుడు హెబ్రీ 8:12 నుండి, "నేను వారి దోషముల విషయమై దయగలిగివారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనననని" నాతో

మాట్లాడాడు. డిగ్రీ వరకు చదువు సాగింది. తర్వాత బి.ఎడ్ ఎంట్రన్స్ రాశాను కానీ నాకు సీటు రాలేదు. ఒక సంవత్సరం గ్యాప్ రావడంతో సమాధానం లేక గడిపాను. పనికి వెళ్ళేటప్పుడు కాలేజీకి వెళ్లాలని ఆశ ఉండేది. 2014 నుండి దేవునిపై ఆధారపడటం, కన్నీటి ప్రార్థన, వాక్య ధ్యానం చేయడం ఎక్కువ చేశాను. దేవా! నేను ఈ సంవత్సరంలో ఏదో ఒకటి చేస్తే నీ గురించి చెప్తానని దేవునికి చెప్పాను. దేవుడు కీర్తన 27:14 ద్వారా మాట్లాడాడు. 2016లో బి.ఎడ్ సీటు ఉందని నల్గొండ గ్రాడ్యుయేట్ అనిత అక్క చెప్పారు. మేనేజ్‌మెంట్ సీటుకు రూ.40000 నుండి రూ.50000 వరకు ఫీజు ఉంది. కానీ దేవుడి దయవల్ల నేను రూ.22000లకే బి.ఎడ్ పూర్తి చేశాను. ఆ టైంలో ఒక ఫ్రెండ్‌కి దేవుని గురించి చెప్పడం జరిగింది. అలా రెండు సంవత్సరాలయ్యింది. మళ్ళీ పీజీ ఎంట్రన్స్ రాశాను. తెలుగులో పీజీ చేయడానికి దేవుని కృప చూపాడు. నల్గొండలోని డాన్ బాస్కో కళాశాలలో సీటు వచ్చింది. పీజీ పూర్తైన తర్వాత ఒక యాడ్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ కావాలని నోటిఫికేషన్ చూశాను. అప్లై చేసినప్పుడు దేవుని కృపను బట్టి మర్రిగూడలో గెస్ట్ ఫ్యాకల్టీగా చేరాను.

క్యాంపులకు వెళ్ళమని నయోమి అక్క చెప్పేవారు. మల్లేష్ అన్న, వెంకన్న అన్న చాలా ఆర్థిక సహాయం చేసారు. దేవుని ప్రేమను చూపించారు. యుఇయస్ఐ పరంగా నయోమి అక్క, వెంకన్న అన్న ఫ్యామిలీస్, చర్చ్ పరంగా మా మామ ఆత్మీయ విషయాలు ఎన్నో నేర్పించారు. సమస్యలలో, సంతోషంలో దేవునిపై ఆధారపడే భాగ్యం దేవుడిచ్చాడు. దేవుని దయ వల్ల బైబిల్ స్టడీస్ తీసుకోవడం, ప్రేయర్స్‌కు, ప్రోగ్రామ్స్‌కు హాజరు కావడం, సాక్ష్యం చెప్పడం, డైరెక్టర్‌గా అలాగే సింగింగ్‌లో పాల్గొనే అవకాశాన్ని దేవుడనుగ్రహించాడు. దేవునిపై ఆధారపడితే గొప్ప కార్యాలు చేస్తాడని గ్రహించి అయనపై ఆధారపడుటకు సహాయం చేస్తున్నాడు.

నేను దేవునితో సరిగా లేనప్పుడు నా జీవితం చాలా వేరుగా ఉండేది. అంటే, సహనం, ఓర్పు నాలో లేవు. స్కూల్ నుండి డిగ్రీ వరకు క్లాస్‌లో చాలా అల్లరిగా టీచర్స్‌ని కామెంట్స్ చేస్తూ ఉండేదాన్ని. నా ప్రక్క కూర్చున్న ఫ్రెండ్స్‌తో కూడా అల్లరి చేస్తూ వాళ్ళని సార్ వాళ్ళతో కొట్టిచ్చి, తిట్టించేదాన్ని. ఇంకా తిరుగుబాటు, లోబడనితనం, చెడ్డ మాటలు, సినిమాలు చూస్తూ పాపంలో నా జీవితం గడిపాను. సినిమాలు అర్థరాత్రి వరకు చూసేదాన్ని. మా కుటుంబంలో అందరితో గొడవలు, అందరినీ కొట్టడం చేసేదాన్ని. కాని దేవుడు కృపచూపి నా హృదయాన్ని మార్చి సమాధానమును అనుగ్రహించాడు. పాత జీవితం తీసివేసి దేవుడు నాలో ఒక్కొక్కటిగా మార్పు తీసుకువచ్చాడు.

యుఇయస్ పరిచయం కావడం ద్వారా ఎలా ఉండాలి, ఎలా బైబిల్ స్టడీస్ తీసుకోవాలి, లైఫ్ స్టైల్ ఎలా ఉండాలి, ఇంకా సువార్త ఎలా చెప్పాలి అనే విషయాలనూ నేర్చుకున్నాను.

నేను ఏవిధంగా దేవుని నమ్మానో, అలాగే నా స్టూడెంట్స్ కూడా ఉండాలని చాలా ప్రయత్నాలు, ప్రార్థనలు చేస్తున్నాను.

చెల్లి వాళ్ళను ప్రోత్సహిస్తూ ఇసి, డిటి, యల్‌టి క్యాంపులకు తీసుకురావడానికి దేవుడు సహాయం చేశాడు. ఇబియస్, బిబియస్‌లను నడిపించడానికి దేవుడు కృప చూపిస్తున్నాడు.

**స్తుతి అంశాలు**

1. దేవుడు నాకిచ్చిన రక్షణను బట్టి
2. చదువు పూర్తి చేసుకోవడానికి దేవుడు సహాయం చేసిన దానిని బట్టి
3. దేవుడు నాకు గెస్ట్ ఫ్యాకల్టీగా ఉద్యోగం ఇచ్చిన దానిని బట్టి
4. అన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం చేస్తున్న దానిని బట్టి
5. తమ్ముడికి బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం వచ్చిన దానిని బట్టి

**ప్రార్థనాంశాలు**

1. మా కుటుంబం ఆత్మీయంగా ఎదగడం కోసం
2. మా అన్న కూతురు విజేత (4 సం॥లు) మాట్లాడదు, నడవదు, కూర్చోదు, ఏమి త్రాగదు, తినదు. పాప స్వస్థత కోసం
3. అక్క వాళ్ళ కుటుంబం ఆత్మీయంగా ఎదగడం కోసం
4. నా వివాహం కోసం

**రోజా,** తుమ్మలపల్లి



# ఐడెంటిటీ క్రైసిస్

– ఎ.ప్రతాప్ కుమార్

ఒక ప్రొఫెసర్ తన స్టూడెంట్స్‌ను ఒక ప్రశ్న అడిగాడు. అదేంటంటే, 'మీరు ఎవరు?' స్టూడెంట్స్ అందరు ఉత్సాహంగా సమాధానాలు చెప్పారు. 'నేను సింగర్', నేను 'ఆర్టిస్ట్', నేను 'కాలేజీ టాపర్' ... చివరిగా ఒక అమ్మాయి నిలబడి 'నేను మిస్టర్ ఎక్స్ గారి కూతురిని' అని చెప్పింది. అదే ప్రశ్న నిన్ను అడిగితే ఏమని చెప్తావు? 'డాక్టరు కూతురిని', 'ఇంజినీరుని', 'పాస్టర్ కొడుకుని' అని చెప్పటానికి ఇష్టపడతాం.

దీనిని 'ఐడెంటిటీ' లేదా 'గుర్తింపు' అని అంటాం. అంటే మనమెవ్వరిమీ, ఏంటి (మన స్థాయి, విలువలు) అని అంచనా వేసుకోవడం.

**బైబిల్‌లో గుర్తింపు కోసం ప్రాకులాడినవారిలో కొందరు**

**1. యూదులకు శత్రువైన హామాను**

రాజైన అహష్వేరోషు హామానును ఎంతో హెచ్చించాడు. మొర్దెకై అనే యూదుడు అతని ముందు వంగకుండా, నమస్కరించకుండా ఉండడం చూసినపుడు మొర్దెకైని మాత్రమే కాకుండా యూదులందరిని చంపడానికి రాజు నుండి ఆజ్ఞలను సంపాదించాడు. కానీ అదే రాజు ఎంతో ఆగ్రహంతో హామానును ఉరి తీయించాడు. రాజు హెచ్చించినా కూడా అందరి చేత నమస్కరింపబడాలనే ఐడెంటిటీని కోరుకున్నాడు, చివరికి తగిన శిక్ష పొందాడు.

**2. కోపపడిన పెద్దకుమారుడు**

తప్పిపోయిన కుమారుడు వచ్చినప్పుడు తండ్రి ఎంతో సంతోషించి క్రొవ్విన దూడను వధించి విందు ఏర్పాటు చేసాడు. కాని పెద్దకుమారుడు మాత్రం 'ఇన్నేండ్ల నుండి నిన్ను సేవించుచున్నానే, నీ ఆజ్ఞను నేనెప్పుడు మీరలేదే, అయిననూ నా స్నేహితులతో సంతోషించునట్లు నా కోసం ఒక్క మేకపిల్లనైనా ఇవ్వలేదని కోపపడ్డాడు'. తనకు గుర్తింపు లేదని బాధపడ్డాడు.

'మనం కూడా అంతేనేమో! కొన్నిసార్లు మనం చేసిన

## “ క్రీస్తులో మన గుర్తింపును గ్రహిస్తే జీవితాంతం సంతోషంగా ఉంటాం.

పనిని ఎవరూ గుర్తించలేదని, మన టాలెంట్స్‌ను మెచ్చుకోలేదని, మనకు ప్రాధాన్యత ఇవ్వలేదని బాధపడుతుంటాం. ఇంకా చెప్పాలంటే, మనకు కమిటీలో రెస్పాన్సిబిలిటీ ఇవ్వలేదని, మనం మెసేజ్ తీసుకున్నప్పుడు శభాష్ అనలేదని, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు స్టూడెంట్స్‌ను తీసుకువస్తే నీవల్లే ఈ ప్రోగ్రాం జరిగిందనీ, క్యాంపుకు ఏర్పాట్లు చేస్తే ప్రశంసల వర్షం కురిపించలేదని విసుక్కుంటాం. నిజమే కదా!

కానీ మన ఫోర్ ఫాథర్స్ (యుఇయస్ఐ) ఏ గుర్తింపును ఆశించకుండా ఎంతో కష్టపడి పనిచేసారు. పరిచర్య కోసం వారి హృదయాలను, గృహాలను తెరిచారు. స్టూడెంట్స్‌ను సొంత పిల్లల్లాగా ప్రేమించారు. స్టూడెంట్స్ కోసం కళాశాలలను, హాస్టల్స్‌ను, వారి గృహాలను దర్శించారు. అయినా వారు గుర్తింపును ఆశించలేదు. ఇప్పుడు కూడా అలాంటి వారు మన ఇయు, ఇజియఫ్‌లలో మనకు మాదిరిగా ఉన్నారు. వారి టైం, టాలెంట్స్, ధనాన్ని మరియు జీవితాలనే క్రీస్తు కోసం, పరిచర్య కోసం సమర్పించారు.

గుర్తింపును కోరుకొని చిక్కుల్లో పడినవారూ ఉన్నారు. దీనినే గుర్తింపు సంక్షోభం (ఐడెంటిటీ క్రైసిస్) అంటారు. ఒంటరితనం, ఇతరులతో పోల్చుకోవడం, నిరుత్సాహం, తప్పులు వెతకడం, ఆత్మన్యూనతా భావం (Inferiority Complex) అనేవి దీని లక్షణాలు. బాల్యం నుండి పెరిగిన పరిస్థితులు, అనారోగ్యం, పేదరికం, బలహీనతలు, వైఫల్యాలు, బంధువులు మరియు స్నేహితులు విమర్శించడం, ఇతరులతో పోల్చుతూ మనలను తప్పుపట్టడం వల్ల మనం ఈ సంక్షోభాన్ని ఎదుర్కొంటాం. దీనివల్ల మన శక్తి సామర్థ్యాలపైన దృష్టి పెట్టం. ఏకాగ్రత, నమ్మకం కోల్పోతాం. ఎవరినీ నమ్మకుండా అనుమానిస్తూ ఉంటాం.

మనలో ఐడెంటిటీ క్రైసిస్ ఉంటే మన దేవుడు ఎంత బాధపడతాడో తెలుసా? ఉదాహరణకు, ఒక ధనవంతుడు తనకుమారుని ఎంతో ప్రేమించి, బాల్యం నుండి అన్నీ సమకూర్చి, తప్పు చేసినప్పుడు ఓర్చుకొని పెంచుతున్నప్పుడు, ఆ కుమారుడు 'నాకెవ్వరూ లేరు, నన్నెవ్వరూ ప్రేమించరు' అని ఏడిస్తే ఆ తండ్రి ఎంత బాధపడతాడో కదా! అలాగే మనకోసం ప్రాణం పెట్టి రక్షించిన దేవుడు, మనం ఆయనను బట్టి సంతోషించ కుండా మన గుర్తింపును వెదుకుతూ, మనుష్యుల నుండి గుర్తింపు ఆశిస్తూ ఉంటే అంతే బాధపడతాడు.

### క్రీస్తులో మన గుర్తింపు ఏమిటి?

ఒక ఐడెంటిటీ కార్డ్‌ను చూసినప్పుడు మనకు రెండు విషయాలు తెలుస్తాయి.

### 1. మనం ఎవరిని సేవిస్తున్నాం

మనం జీవం గలిగిన దేవుని సేవిస్తున్నాం. ఆయన మహాఘనుడు, సృష్టికర్త మరియు మన రక్షకుడు.

### 2. మనమెవరం

మనం ఆ గొప్ప దేవుని పిల్లలం, వారసులం. విలువ బెట్టి కొనబడ్డాం. దేవుని యాజకులం, రాయ బారులం మరియు ఆయన సొత్తు.

ఇంతకంటే గొప్ప గుర్తింపు ఏముంటుంది?

క్రీస్తులో మన గుర్తింపును గ్రహిస్తే జీవితాంతం సంతోషంగా ఉంటాం.

### ఐడెంటిటీ క్రైసిస్‌ను అధిగమించడానికి కొన్ని సూత్రాలు

1) మనం పరిపూర్ణులం కాదు. కానీ దేవుడు మనకు విభిన్నమైన వరాలు ఇచ్చాడని అంగీకరించాలి. ఇతరులతో పోల్చుకోకూడదు.

2)తలాంతులను గుర్తించి వాటిని మెరుగుపరచు కోవాలి. వాటిని దేవుని మహిమ కోసం వాడాలి.

3) ధైర్యంగా, నమ్మకంగా, సంతోషంగా ఉండాలి.

4) మనుష్యులను సంతోషపెట్టడానికి కాకుండా దేవుని సంతోషపెట్టడానికి ప్రయత్నించాలి.

5) మనలను ప్రోత్సాహపరిచే విశ్వాసులతో సహవాసం చేయాలి.

### వీటన్నిటికంటే ముఖ్యంగా

1. దేవుని వాక్యాన్ని హృదయంలోకి వెళ్లనివ్వాలి.
2. మనస్పూర్తిగా ప్రార్థించాలి.
3. దేవుని ఆత్మచేత నింపబడాలి.

ఈ విధంగా చేసినప్పుడు తప్పకుండా ఐడెంటిటీ క్రైసిస్‌ను అధిగమించగలం. దేవుడు అట్టి కృపను అనుగ్రహించును గాక!


ఎ.ప్రతాప్ కుమార్, గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

# సవాలుతో కూడిన సాక్ష్యం

## సహో. పి. సత్కీర్తి రావుగారి జీవితం మరియు పరిచర్య

(1933-2018)

– రూత్ వినయ్



సహో. పి. సత్కీర్తి రావు ఆగస్టు 21, 1933న శ్రీ పొలవరపు టైటస్ మరియు శ్రీమతి నవమి దంపతులకు బాపట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌లో జన్మించారు. అతనికి ముగ్గురు అన్నలు మరియు ఒక అక్క – వారు పి. సత్యానందం, మిస్. ఎలిజిబెత్, పి. బాబురావు, పి. అభిషేకరావు మరియు సహో. పి. సత్కీర్తిరావు అందరిలో చిన్నవాడు. అతని తండ్రి రైల్వే ఉద్యోగిగా చాలా తక్కువ జీతంతో ఈ ఐదుగురు పిల్లలను పెంచారు మరియు వారు సాల్వేషన్ ఆర్మీ సంఘానికి చెందినవారు.

### పాఠశాల చదువులు మరియు రక్షణానుభవం

సహో. సత్కీర్తిరావు తన ప్రాథమిక పాఠశాల విద్యను బాపట్లలో మరియు హైస్కూల్ విద్యను 11వ తరగతి వరకు నెల్లూరులో క్రిస్టియన్ బాలుర హాస్టల్‌లో ఉంటూ చదివారు. కనీస అవసరాలకు డబ్బు లేకపోవడంతో ఆ రోజుల్లో తాను ఎలా కష్టాలు పడ్డారో, ఎలా జీవించారో చాలాసార్లు చెప్పేవారు. తాను హైస్కూల్లో చదువుతున్నప్పుడు, 1949లో మద్రాసు నుండి ప్రొఫెసర్ ఈనాక్ మరియు డాక్టర్ స్ట్రెరెట్ నిర్వహించిన రిట్రీట్‌కు హాజరయ్యాడు. అతని హాస్టల్ సహచరుడు, సహో. రూబెన్ అతనికి సువార్తను వివరించాడు మరియు ప్రభువును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించేలా మార్గనిర్దేశం చేశాడు. (అక్టోబర్ 22వ తేదీన జరిగిన అంత్యక్రియల సందర్భంలో సహో. రూబెన్, వారు హాస్టల్‌లో కలిసి గడిపిన సమయం గురించి మరియు సహో. సత్కీర్తి రావు దేవునికి ఎలా నిబద్ధత చూపారు అనే దాని గురించి మాట్లాడారు). సహో. రూబెన్ ఇలా వ్యాఖ్యానించారు, "చిన్న వయస్సులో, సత్కీర్తి రావు చాలా నెమ్మదిగా, మౌనంగా ఉన్నా, జాతీయ మరియు అంతర్జాతీయ నాయకుడిగా మరియు వక్తగా ఎలా రూపాంతరం చెందాడో మరియు గొప్ప పరిచర్య చేయడానికి ప్రభువు అతనిని ఎలా ఉపయోగించుకున్నాడో నాకు తెలుసు." దేవునికే మహిమ!

### ఉన్నత చదువులు మరియు మద్రాసులోని బ్రాహ్మణ పాఠశాలలో విద్యా బోధన

ఉన్నత పాఠశాల పూర్తి చేసిన తర్వాత తదుపరి చదువుల నిమిత్తం, సహో. సత్కీర్తి మద్రాసు వెళ్లి ఇంటర్, బీఎస్సీ, టీచర్ ట్రైనింగ్ (బీటీ) చేశారు. తర్వాత మద్రాసులోని బ్రాహ్మణ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరారు. అక్కడ చాలా మంది క్రైస్తవేతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ప్రభావితం చేయడానికి దేవుడు తనను ఉప్పు మరియు వెలుగుగా ఉపయోగించుకున్నాడు. ఒకసారి, బైబిల్ సొసైటీ బృందం కొత్త నిబంధనలను పంపిణీ చేయడానికి వారి పాఠశాలకు

వెళ్ళింది. వారు అనుమతి కోసం ప్రిన్సిపాల్‌ని సంప్రదించినప్పుడు, "మీరు బైబిళ్లు ఎందుకు పంపిణీ చేయాలనుకుంటున్నారు, మా స్కూల్‌లో మిస్టర్. పి. సత్కీర్తి రావు అనే సజీవ బైబిల్ ఉంది" అని చెప్పారు. అతని మంచి సాక్ష్యం కారణంగా ప్రిన్సిపాల్ అతనిని నైతిక తరగతులు మరియు బైబిల్ బోధించడానికి అనుమతించారు. ఒకసారి, వారి పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది బస్సులో విహారయాత్రకు వెళుతున్నారు. వారు ఒక వంతెనను దాటిన వెంటనే, అది కూలిపోయింది. అప్పుడు, ప్రిన్సిపాల్ ఇలా వ్యాఖ్యానించారు, "సత్కీర్తిరావు మాతో ఉన్నారు కాబట్టి, ఈ ప్రమాదం నుండి దేవుడు మమ్మల్ని రక్షించాడు." ఈ విధంగా దేవుడు సహో. సత్కీర్తిరావుని క్రైస్తవేతర సహచరులను ప్రభావితం చేసేలా ఉంచాడు. అతని జీవితం చాలా మంది ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు నిజమైన స్ఫూర్తి. ఆ రోజుల్లో తాను యుఇయస్ఐ గ్రూప్‌తో బైబిల్ అధ్యయనాలు మరియు ప్రార్థనా సమావేశాలకు హాజరయ్యాడు మరియు చెన్నై లోని 'యెహోవా షమ్మా'లో ఆదివారం ఆరాధనకు హాజరయ్యేవాడు. అక్కడ యుఇయస్ఐ పరిచర్య ప్రారంభ సంవత్సరాల్లో ప్రొఫెసర్ ఈనాక్ మరియు ఇతరులతో మంచి సహవాసం కలిగి ఉన్నాడు.

## యుఇయస్ఐ పరిచర్య

సహో. సత్కీర్తి పూర్తికాల పరిచర్య కోసం తన జీవితాన్ని అంకితం చేయడానికి ప్రభువు నడిపించాడు మరియు అతను 1963లో యుఇయస్ఐలో స్టాఫ్ వర్కర్‌గా చేరాడు. ప్రభువు అతన్ని పరిచర్యకు పిలిచిన రోజు, అబ్రాహాము వలె, ప్రభువు "అతనిని ఆశీర్వదించాడు మరియు చాలా మందికి ఆశీర్వాదంగా ఇచ్చాడు" (ఆది 12:1-3). డాక్టర్. స్టెరెట్ మరియు ప్రొఫెసర్ ఈనాక్ తనకు సలహాదారులు మరియు మార్గదర్శకులు అని సహో.సత్కీర్తిరావు చెప్పేవారు. ప్రొ.ఈనాక్ నా ఆధ్యాత్మిక తండ్రని కూడా చెప్పేవారు. ప్రొ.ఈనాక్ సున్నితంగా కౌన్సెలింగ్ చేస్తూ, మార్గనిర్దేశం చేస్తున్నందున, డాక్టర్ స్టెరెట్ అతనిని అనేక విధాలుగా సరిదిద్దేవారు. ముఖ్యంగా తాను మాట్లాడే మరియు వ్రాసిన ఇంగ్లీషును డాక్టర్ స్టెరెట్ నిర్దాక్షిణ్యంగా సరిదిద్దేవారు. డా. స్టెరెట్‌కి సహో. సత్కీర్తి నుండి ఉత్తరాలు వచ్చినప్పుడల్లా, అతను అన్ని తప్పులను అండర్ లైన్ చేసి, సరిదిద్ది చూపించేవాడు. సహో.సత్కీర్తి ఇలా అన్నాడు, "ఇది అవమానకరమైన అనుభవం అయినప్పటికీ, నా ఇంగ్లీషును మెరుగుపరచుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడింది.'' వారు చాలా సంవత్సరాలుగా బోధించకుండా మరియు బైబిలు స్టడీస్ కూడా తీసుకోకుండా సీనియర్ల క్రింద నేర్చుకున్నారని ఆయన చెప్పేవాడు. పరిచర్య కోసం ఆయన క్రమశిక్షణ మరియు శిక్షణ పొందిన విధానం అదే.

ఆ సమయంలో చాలా తక్కువ మంది సిబ్బంది పరిచర్యలో ఉన్నారు మరియు పరిచర్య ప్రారంభ దశలో ఉంది. ప్రధాన కార్యదర్శిగా సహో. చాంద పిళ్ల



పరిపాలనను చూసేవారు. అయితే ఫీల్డ్ స్టాఫ్‌గా సహో. సత్కీర్తిరావు మరియు సహో. పి.సి.వర్గీస్ మొత్తం దేశాన్ని రెండుగా విభజించారు. ఒకరు ఉత్తరానికి వెళ్ళితే మరొకరు దక్షిణానికి వెళ్ళేవారు మరియు సహో.పి.సి. వర్గీస్ తూర్పు వైపుకు వెళితే, సహో. సత్కీర్తి పశ్చిమానికి వెళ్ళేవారు. ఆ విధంగా వారు విద్యార్థి పరిచర్యను స్థాపించడానికి దేశం మొత్తాన్ని దున్నేశారు. ఆ ప్రారంభ సంవత్సరాలలో యుఇయస్ఐ గ్రాడ్యుయేట్ల పరిచర్యకు సత్కీర్తిరావు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. సహో. సత్కీర్తి దేవుని వాక్యాన్ని లోతుగా అధ్యయనం చేయాలనే ఆసక్తితో యూనియన్ బైబిల్ సెమినరీలో కరెస్పాండెన్స్ ద్వారా బి.డి చదివారు. బి.డి పూర్తి చేయడానికి అతనికి చాలా సంవత్సరాలు పట్టిందని మరియు ఎంతో కష్టపడినట్లుగా చెప్పేవారు. అది పూర్తి చేసినప్పుడు చాలా సంతోషించారు. అటువంటి అనుభవంతో అతను యువ గ్రాడ్యుయేట్లను వేదాంత అధ్యయనాలు చేయమని ప్రోత్సహించారు. థియాలజీలో తదుపరి చదువుల కోసం మరియు పిహెచ్.డి చేయాలని కూడా ఆయన కొందరిని సిఫార్సు చేశారు.

## వివాహం మరియు కుటుంబ ఆశీర్వాదాలు

సహో. సత్కీర్తిరావు సిస్టర్. సిసీలియా పాల్‌ని వివాహం చేసుకోడానికి ప్రొ.ఈనాక్ వంటి పెద్దల ద్వారా ప్రభువు నడిపించాడు. 1964లో సిసిలియా పాల్‌తో తన వివాహం సహో. భక్త సింగ్ ద్వారా నిర్వహించ బడిందని అతను ఎప్పుడూ గర్వంగా చెప్పుకుంటాడు. తాను ఇలా

చెప్పేవారు, "మా పెళ్లి సమయంలో, సహో. భక్త్ సింగ్ మేము క్రమం తప్పకుండా బైబిల్ చదువుతాము మరియు కలిసి ప్రార్థిస్తాము అని మాతో వాగ్దానం చేపించారు, దానిని మేము అనుసరిస్తాము". అతను పూర్తికాల పరిచర్యలో నిమగ్నమై ఉన్నందున, అతని భార్య శ్రీమతి సిసిలియా పాల్ కర్నూలులోని కె.వి.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశారు. ఆమె కుటుంబానికి మరియు పిల్లల చదువుకు ఆర్థికంగా గొప్ప మద్దతునిచ్చింది. నెలలో దాదాపు 15 రోజులు మరియు కొన్నిసార్లు 20 రోజులు కూడా తాను పరిచర్య కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళేవాడు, కానీ అతని భార్య శ్రీమతి సిసిలియా, కుటుంబ బాధ్యతలను మోస్తూ, 5 మంది పిల్లలను పెంచి, వారికి విద్యను అందించింది. స్వభావరీత్యా వారిద్దరూ భిన్నమైనప్పటికీ దేవుని మహిమ కొరకు ఒక ఆదర్శవంతమైన కుటుంబ జీవితాన్ని నిర్మించుకున్నారు. వారి కుటుంబ జీవితం యొక్క ఫలం ఇప్పుడు వారి 5 పిల్లల కుటుంబాల జీవితాలలో కనిపిస్తుంది. సహో. సత్కీర్తి తన భార్య యొక్క మద్దతు మరియు భాగస్వామ్యాన్ని ఎల్లప్పుడూ గుర్తించి, అభినందిస్తూ ఉండేవాడు. ఆమె ఎక్కువగా మాట్లాడదు, కానీ ఆమె చిరునవ్వుతో ఉంటుంది మరియు ప్రార్థన,



ఆతిథ్యం మరియు ఆర్థిక సహాయం ద్వారా వివిధ మార్గాల్లో ప్రభువు పనిలో పాల్గొంటుంది.

ప్రభువు వారికి ముగ్గురు కుమార్తెలను అను గ్రహించాడు – మెర్సీ హెప్సిబా, గ్రేస్ రెబెక్కా, జాయ్ నయోమి మరియు ఇద్దరు కుమారులు లూక్ డేవిడ్ మరియు శామ్యూల్ జోసెఫ్. వారి కుటుంబ ప్రార్థనలో ప్రభువును వారి వ్యక్తిగత రక్షకుడిగా, ప్రభువుగా మరియు దేవుడిగా అంగీకరించడానికి ప్రభువు వారందరికీ సహాయం చేసాడు. పిల్లలందరూ వారి చదువుల్లో చాలా బాగా రాణించారు. మరియు ప్రభువు వారికి మంచి ఉద్యోగాలను అనుగ్రహించాడు. అందరూ మంచి విశ్వాసులను వివాహం చేసుకున్నారు మరియు మంచి క్రైస్తవ గృహాలను స్థాపించారు. డా. మెర్సీ భిలాయ్ స్టీల్ ప్లాంట్ యొక్క డిప్యూటీ మేనేజర్‌గా ఉన్న శ్రీ కె. రవి కుమార్‌ను వివాహం చేసుకున్నారు, డాక్టర్ గ్రేస్ విఐటి, వెల్లూరులో ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ ఎడిసన్‌ను వివాహం చేసుకున్నారు, జాయ్, ఇంగ్లీష్ లెక్చరర్ మిస్టర్ మెల్విన్, వ్యవసాయ అధికారి, (సహో. సత్కీర్తి రావు సహోదరి కుమారుడు), ఇంజనీర్ అయిన పెద్ద కుమారుడు లూక్ డేవిడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డాలీని వివాహం చేసికొని న్యూజిలాండ్‌లో స్థిరపడ్డారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శామ్యూల్ జోసఫ్, యంసిఏ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సౌమ్యను వివాహం చేసుకున్నారు. వారి ఉద్యోగాలతో పాటు అందరూ దేవుని రాజ్యాన్ని నిర్మించే పరిచర్యలో పాల్గొంటున్నారు. ప్రభువు ఒక్కొక్కరికి ఇద్దరు పిల్లలను అనుగ్రహించాడు. సహో. సత్కీర్తిరావు మరియు శ్రీమతి సిసిలియా పది మంది మనవళ్ళతో ఆశీర్వదించబడ్డారు. తన పిల్లలు మరియు పది మంది మనవళ్ళ గురించి ఎల్లప్పుడూ సంతోషంగా మరియు గర్వంగా ఉండేవారు. కీర్తన 128: 6లో మనం చదివినట్లుగా. "నీవు నీ పిల్లల పిల్లలను చూచెదవు." "ప్రభువునకు భయపడి ఆయన మార్గములలో నడచువాడు ధన్యుడు" (కీర్త 128:1). ఆశీర్వదించబడిన కుటుంబానికి ఇది రుజువు.

### ఇవాంజెలికల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియాతో కలిసి పరిచర్య

సహో. సత్కీర్తిరావు, యుఇయుఐతో 17 సంవత్సరాలు పనిచేసిన తర్వాత, ఇయఫ్ఐ (Evangelical Fellowship of India)లో ఇవాంజలిజం మరియు రివైవల్ సెక్రటరీగా చేరడానికి ప్రభువు అతనికి మార్గనిర్దేశం చేశాడు. అతను ఈశాన్య భారతదేశంతో సహా భారతదేశం అంతటా పర్యటించి, నాయకులను మరియు పాస్టర్‌లను సన్నద్ధం చేయడానికి మరియు సంఘ పరిచర్యను పునరుద్ధరించడానికి ప్రార్థన సమావేశాలు మరియు ఎక్స్‌పోజిటరీ సెమినార్‌లను నిర్వహించారు. ఇయఫ్ఐలో 17 సంవత్సరాలు పనిచేసిన తరువాత, అతను ఇయఫ్ఐ నుండి రిటైర్ అయ్యారు. కానీ 'ఇంటర్‌సర్వ్' వారు ఆయనను జీవితాంతం వరకు పరిచర్యలో నియమించారు. ఆయన యుయస్ఏ, కెనడా, ఇంగ్లాండ్, థాయ్‌లాండ్, శ్రీలంక, నేపాల్, ఆమ్‌స్టర్‌డామ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మరియు ఇతర ప్రదేశాలలో అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొనడానికి మరియు ఆ సమావేశాలలో ప్రసంగించడానికి వెళ్ళారు. జాతీయ నాయకుడిగా అనేక కార్యనిర్వాహక కమిటీలలో, అనేక పరిచర్యలకు తన సలహాలను మరియు మార్గదర్శ కత్వంను ఇచ్చారు. అనేకమంది క్రైస్తవ నాయకులకు కౌన్సెలింగ్ మరియు మార్గదర్శకత్వం చేయడం ఒక ఆశీర్వాదం. వివాహాలు మరియు క్రైస్తవ గృహాలను స్థాపించడానికి అనేక మంది గ్రాడ్యుయేట్‌లకు కౌన్సెలింగ్ మరియు

మార్గనిర్దేశం చేశారు. కుటుంబ సమస్యలతో సతమతమవుతున్న కొన్ని కుటుంబాలకు ఆయన సహాయం చేసి వారి కుటుంబ సమస్యలను పరిష్కరించడంలో సహాయపడ్డారు.

## మనకు అందించిన సవాలు

సహో. సత్కీర్తిరావు జీవితం మరియు పరిచర్య నుండి మనము యుఇయస్ఐలో అధ్యయనం చేసే మౌళిక విలువలను కనుగొనవచ్చు. అతను ప్రధాన విలువలు బోధించడు, కానీ అవి తన మాదిరి జీవితం ద్వారా ప్రస్ఫుటమవుతున్నాయి. ఇక్కడ మనం అనుసరించ దానికి ఒక సవాలుతో కూడిన మాదిరి జీవితం ఉంది.

### 1) దేవుని పట్ల నిబద్ధత

ఎ) సాధారణ వ్యక్తిగత మౌన ధ్యాన సమయం

బి) సాధారణ ప్రార్థన జీవితం

సి) దేవునితో వ్యక్తిగత నడక, విశ్వాస జీవితం, సరళమైన జీవనశైలి చాలా మందికి గొప్ప సవాలు మరియు మాదిరి.

### 2) దేవుని వాక్యం పట్ల నిబద్ధత మరియు దేవుని వాక్యాన్ని ప్రకటించడం

ఎజ్రా లాగా (ఎజ్రా 7:10) క్రమం తప్పకుండా వ్యక్తిగత బైబిల్ స్టడీ చేసేవారు మరియు వివరణాత్మక బోధన కోసం క్రమబద్ధమైన నోట్స్ రాసుకునేవారు. భారతదేశంలోని అత్యుత్తమ ఎక్స్‌పోజిటరీ బోధకులలో ఒకరుగా ఎంచబడ్డారు. ప్రసంగాలలో హాస్యాన్ని జోడించి బోధించేవారు, అదే సమయంలో మంచి బైబిల్ బోధన చాలా స్పష్టంగా మరియు చాలా లోతుగా మరియు ఖండితంగా ఉండేది. ఎక్స్‌పోజిటరీ ప్రీచింగ్ వర్క్‌షాప్‌లు నిర్వహించేందుకు మరియు గ్రాడ్యుయేట్‌లకు మరియు చర్చి పెద్దలకు శిక్షణ ఇచ్చేవారు. తన బోధన మరియు ఆచరణాత్మక జీవితంలో బైబిల్ విలువలను ఎప్పుడూ పలచన చేయలేదు.

### 3) దేవుని పరిచర్య పట్ల నిబద్ధత

మనం యుఇయస్ఐలో అధ్యయనం చేసే అన్ని ప్రధాన విలువలను అతని జీవితంలో మరియు పరిచర్యలో కనుగొనవచ్చు.

ఎ) వ్యక్తిగత సువార్త పరిచర్య: వ్యక్తులకు సువార్తను పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేవారు. సాధారణంగా, సువార్త పంచుకోకుండా ఎవరినీ విడిచిపెట్టడు.

బి) సహవాస నాణ్యత: తాను ఎల్లప్పుడూ సహవాసానికి ప్రాముఖ్యతనిచ్చేవాడు. "ఏం తిన్నావు అన్నది కాదు, ఎవరితో తిన్నావు అన్నదే ముఖ్యం" అని చెప్పేవాడు. ఆయన ఎల్లప్పుడూ ప్రజలతో ఉండేవాడు మరియు ప్రజల మనిషి.

సి) వ్యక్తులతో ఆయనకు గల పారదర్శక సంబంధాలు మరొక గొప్ప లక్షణం. ఎల్లప్పుడూ స్పష్టంగా మరియు ప్రజలకు చెప్పడానికి మరియు సరిదిద్దడానికి సిద్ధంగా ఉండేవాడు. కౌన్సెలింగ్ మరియు ప్రజలకు సహాయం చేయడంలో అతను ఎల్లప్పుడూ ధైర్యంగా మరియు సిద్ధంగా ఉండేవాడు. అదే సమయంలో తన తప్పులను అంగీకరించడానికి మరియు క్షమాపణ అడగడానికి కూడా వెనుకాడేవాడు కాదు. తాను బాధపెట్టానని భావించిన వారికి క్షమించమని లేఖలు రాసిన కొన్ని సందర్భాలు ఉన్నాయి.

డి) ఆధ్యాత్మిక తండ్రి మరియు మార్గదర్శకుడు: సహో. క్రిష్ణయ్య దంపతులు, యుఇయస్ఐ స్టాఫ్‌గా కర్నూలులో ఉన్నప్పుడు, వారి కుటుంబ జీవితం మరియు పరిచర్య కోసం ఆయన, తండ్రి సంరక్షణ మరియు మార్గదర్శకత్వం పొందారు. వారితో పాటు కర్నూలు ఇఙియఫ్ సభ్యులందరూ (మా కుటుంబం కూడా) ఇటువంటి అనుభవాన్నే పొందారు.

సహో. సత్కీర్తిరావుగారి జీవితం మరియు పరిచర్య నుండి మనం నేర్చుకోవలసిన అనేక సవాలు పాఠాలు ఉన్నాయి. ఆయన జీవిత చరిత్ర పుస్తక రూపంలో సమీప భవిష్యత్తులో ప్రచురించబడుతుందని ఆశిద్దాం. ఇది ఆయన యొక్క జీవితం మరియు పరిచర్య గురించి మరిన్ని వివరాలను తెలుసుకోవడానికి మనకు సహాయ పడుతుంది. సహో. సత్కీర్తిరావు గారి అంత్యక్రియలు, అక్టోబర్ 23న జరిగిన సంస్మరణ సభ ఉద్వేగభరితంగా ఉన్నప్పటికీ అదే సమయంలో పునరుజ్జీవ సమావేశంలా జరిగింది. చాలా మంది ప్రజలు, కుటుంబ సభ్యులందరూ వారి అనుభవాలను, అతని జీవితం మరియు పరిచర్య ద్వారా పొందిన ఆశీర్వాదాలను పంచుకున్నారు.

సహో. సత్కీర్తిరావులాగా జీవించడానికి మరియు దేవునికి సేవ చేయడానికి మన జీవితాలను అంకితం చేయడం అనే సవాలును స్వీకరిద్దాం. ప్రభువు వారి కుటుంబాన్ని ఓదార్చి, ఆయన అడుగుజాడల్లో నడవడానికి మరియు దేవుని సేవ చేయడానికి వారికి సహాయం చేయును గాక! సమస్త స్తుతి, కీర్తి దేవునికి మాత్రమే చెందును గాక!.

**(సహో.ఎం.కృష్ణయ్య దంపతులు యుఇయస్ఐ-ఏపీ స్టాఫ్‌గా కర్నూలులో ఉన్నకాలంలో సత్కీర్తిరావు గారి కుటుంబంతో వారికి ఉన్న అనుబంధంతో మరియు పరిచర్య అనుభవాలతో రచించిన ఆంగ్ల వ్యాసానికి తెలుగు అనువాదం)**

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

"భూమిమీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు; పరలోకమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు; నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును" (మత్తయి 6:19-21). యేసుప్రభువు ఈ వాక్య భాగంలో ధనమును గూర్చి క్రొత్త విషయాన్ని తెలియచేస్తున్నాడు. ఈ లోకం మనం ఎంత ధనార్జన చేసామనే విషయంతోనే మనలను కొలుస్తుంది, కానీ భూమి మీద మనం కూర్చుకొన్న ధనమునకు ఎంత మాత్రం భద్రత లేదు. చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు. ఇక్కడ భయముంది. కానీ పరలోకంలో ఉన్న నీ ధనం దొంగలించబడుతుందని ఏ మాత్రం భయపడనవసరం లేదు. అక్కడ భద్రత ఉంది, భయము లేదు. ఈ రోజులలో అనేక రకాలుగా మన ధనమును దొంగిలించడానికి దొంగలు ప్రయత్నం చేస్తున్నారు. ఏమాత్రం భద్రత లేదు. మనం ధనం కలిగియుండవచ్చు కానీ ధనం మనలను కలిగియుండకూడదు. మనం ధనమునకు దాసులం కాకూడదు. మనం దేవునికి దాసులం. మనలను నడిపించేది ప్రభువు. "నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును. మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి (కొలస్స 3:1-2).

దేవుడు మనలను మెండుగా దీవించును గాక!

### స్తుతించండి

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దాన్ని బట్టి

### ప్రార్థించండి

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. మహేశ్వరం ప్రాపర్టీ పనులకు అవసరమైన రూ. 5 లక్షల కొరకు
3. ఫిబ్రవరి మాసంలో చెల్లించవలసిన థర్డ్ ఫేజ్ స్టాఫ్ ఇన్సూరెన్స్ గురించి
4. ఫిబ్రవరి మాసంలో చెల్లించవలసిన సెకండ్ ఫేజ్ స్టాఫ్ చిల్డ్రన్ ఎడ్యూకేషన్ అలవెన్సు గురించి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Jan-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| Opening Balance | 8,616 | Field Staff Salaries | 4,36,485 |
| General Contribution | 5,55,481 | Office Staff Salaries | 1,15,872 |
| Staff Support | 1,32,701 | Repairs & Maintenance | 9,703 |
| | | Subsidy to camps & conf. | 23,000 |
| | | UESI | 25,000 |
| | | NEGF | 3,000 |
| | | Bihar State Support | 16,000 |
| | | Gratuity Fund | 16,000 |
| | | SWF | 50,000 |
| | | Closing Balance | 1,738 |
| **Total** | **6,96,798** | **Total** | **6,96,798** |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 2,07,375 | UESI | 2,07,375 |



# Description of Dynamic Disciples

They love the Word and not the World.
They revere God.
They love fellowship and long for Prayer and Fasting.
They are teachable and ready for correction.
They have dynamic (saving) Faith.
They always speak the truth in love.
They are peace makers and peace seekers.
They love people and are compassionate towards others.
They respect and honour people.
They are sensitive to others' feelings.
Their temper is under control.
They practice patience and are long-suffering.
They are slow to speak and eager to listen.
They are quick to forgive and forget other's fault.
They never defend themselves.
They always think about growth.
They are content with what God gave them.
They are Spirit-controlled.
Their spirits are sensitive to sin.
They do not have holier-than-thou attitude.
They are always optimistic and not pessimistic.
They are pure in every aspect.
They compete to be models (not modelling).
They discuss but do not argue
They never shout at others.
They are good in extending hospitality.
They follow the Master and not men.
They never maintain lobbies/groups.
May we be True Disciples of our GREAT GURU

**- A.Justin Anand Raj, Nizamabad**

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)